


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం,
మార్చి 8, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 10 | వెల 4/-

## ఎన్నికలప్పుడే రాజకీయాలు. తరువాత అభివృద్ధే మా లక్ష్యం

**గత ప్రభుత్వం కేంద్రంతో గిల్లికజ్జాలు పెట్టుకుని ప్రాజెక్టును పక్కనబెట్టింది**



**మేం అధికారంలోకి రాగానే కేంద్రంతో మాట్లాడి సమస్యను పరిష్కరించాం**

**ఉత్తర తెలంగాణ అభివృద్ధి చెందాలంటే ఎలివేటెడ్ కారిడార్ పూర్తవ్వాలి**

**కేంద్రం సహకరించకపోతే కొట్లాడుతాం : సీఎం రేవంత్ రెడ్డి**

హైదరాబాద్: రాజీవ్ రహదారిపై ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. సికింద్రాబాద్‌లోని అల్వాల్ టిమ్స్ సమీపంలో సీఎం భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. రాజీవ్ రహదారిపై 11 కిలోమీటర్ల పొడవుతో 6 లేన్లతో భారీ ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మించనున్నారు. రూ. 2,232 కోట్లతో ఈ పనులను చేపట్టనున్నారు. ఈ కారిడార్ పూర్తయితే.. హైదరాబాద్ నుంచి సిద్దిపేట, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ వైపు వెళ్లే వారికి ప్రయాణం సులభం కానుంది. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. ఎలివేటేడ్ కారిడార్ పూర్తయితే మేడ్చల్ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. దీని ద్వారా మేడ్చల్, కుత్బుల్లాపూర్, కరీంనగర్, ఆదిలాబాద్ ప్రయాణం సులభతరం అవుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఘర్షణతో ఈ ప్రాజెక్టు ఆలస్యమైందని రేవంత్ విమర్శించారు. ప్రజల అవసరాన్ని మర్చిపోయి గత ప్రభుత్వం కేంద్రంతో గిల్లికజ్జాలు పెట్టుకుని ప్రాజెక్టును పక్కనబెట్టిందని మండిపడ్డారు. తాము అధికారంలోకి రాగానే కేంద్రంతో మాట్లాడి సమస్యను పరిష్కరించామని చెప్పారు. ప్రధాని మోదీని, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కలిసి ప్రాజెక్టు అవసరాన్ని వివరించామని చెప్పారు. భైముల కేటాయింపు, చాంద్రాయణగుట్ట రక్షణశాఖ భూముల లీజ్ రెన్యూవల్ చేయకుండా గత ప్రభుత్వం జాప్యం చేసిందన్నారు సీఎం రేవంత్. తమ ప్రభుత్వమే అధికారులతో సమీక్షించి రక్షణ శాఖకు భూములు అప్పగించామని తెలిపారు. కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం సహకరించడంతో కేంద్రం రాష్ట్రానికి సహకరించిందన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ దిక్కుమాలిన విధానాలతో ప్రజలకు శిక్ష పడిందని దుయ్యబట్టారు. 'ఈ ఎలివేటేడ్ కారిడార్ ఉత్తర తెలంగాణ అభివృద్ధికి ముఖద్వారం. ఉత్తర తెలంగాణ అభివృద్ధి చెందాలంటే ఎలివేటేడ్ కారిడార్ పూర్తవ్వాలి. ప్రజల అవసరాల కోసమే ఒక మెట్టు దిగా.. రాజకీయాల కోసం కాదు. అభివృద్ధి కోసం మెట్టు దిగడంలో తప్పు లేదు. బీఆర్ఎస్ పాలనలో హైదరాబాద్‌లో ఏదైనా ఒక శాశ్వత అభివృద్ధి చేశారా? ఈ నగరంలో ఏదైనా అభివృద్ధి జరిగిందంటే అది కాంగ్రెస్ పాలనలోనే. కేసీఆర్ హయాంలో గంజాయి, డ్రగ్స్, పబ్బులు తప్ప ఏం రాలేదు. అభివృద్ధి కోసం భవిష్యత్తులోనూ కేంద్రాన్ని అడుగుతూనే ఉంటాం. కేంద్రం సహకరించకపోతే కొట్లాడుతాం. ఈ నగరాన్ని అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి చేస్తాం. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు. ఎన్నికలు ముగిశాక అభివృద్ధి మా లక్ష్యం. రాబోయే రోజుల్లో కంటోన్మెంట్ ప్రాంతాన్ని కూడా అభివృద్ధి చేస్తాం. మా పోరాటం ఫలించిందని కేటీఆర్ అంటుండు.. ఏం పోరాటం చేసిండు. ట్విట్టర్‌లో పోస్టులు పెట్టుడా? మేం అనుమతులు తీసుకొస్తే ఆయన పోరాటం అని చెప్పుకుంటుండు. ఈ వేదికగా కేటీఆర్‌కు నేను సూచన చేస్తున్నా. హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం ఇందిరా పార్కు వద్ద కేటీఆర్ ఆమరణ దీక్ష చేయాలి. కేటీఆర్ చచ్చుడో అభివృద్ధికి నిధులు వచ్చుడో తేలే వరకు దీక్ష చేయాలి. ఆయన దీక్షకు దిగితే మా కార్యకకర్తలే ఆయన్ను కంచె వేసి కాపాడుతారు.' అని రేవంత్ పేర్కొన్నారు.



## రేవంత్ సర్కార్‌ను కూల్చం.. ఐదేళ్లు ఉండాల్సిందే!: కేటీఆర్



## తెలంగాణలో టెన్త్ పరీక్షల షెడ్యూల్ విడుదల

# జగన్ చేయూత

**జిల్లాలో 84,678 మందికి రూ.158.77 కోట్ల చేయూత నిధులు**

**జిల్లా నుంచి కార్యక్రమంలో భాగస్వామ్యమైన జాయింట్ కలెక్టర్, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు**



విశాఖపట్టణం, మార్చి 07, వార్త మిర్రర్:– వైఎస్సార్ చేయూత పథకం నాలుగో విడతలో భాగంగా జిల్లా నుంచి 84,678 మంది ఆర్థిక ప్రయోజనం పొందారు. వారిలో గ్రామీణ విశాఖకు చెందిన వారు 14,836 మంది ఉండగా, జీవీఎంసీ పరిధిలోని వారు 69,842 మంది ఉన్నారు. ఒక్కొక్కరి ఖాతాలో రూ.18,750 చొప్పున మొత్తం రూ.158,77,12,500 నిధులు జమ అయ్యాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గురువారం అనకాపల్లి జిల్లా కశింకోట మండలం పిసినికాడలో ఏర్పాటు చేసిన బహిరంగ సభ ద్వారా చేయూత నిధులను విడుదల చేసి మహిళల బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. అనంతరం మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. మహిళల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించారు. తదుపరి మీట నొక్కి ఆన్లైన్ ద్వారా నిధులను విడుదల చేశారు. ముఖ్యమంత్రి ప్రసంగం అనంతరం విశాఖపట్నం జిల్లా నుంచి లబ్ధిపొందిన మహిళలకు జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, డి.ఆర్.డి.ఎ. పీడీ, మైనారిటీ సంక్షేమ శాఖ ఈడీ, ఇతర అధికారుల చేతుల మీదుగా మహిళా లబ్ధిదారులకు రూ.158,77,12,500 విలువగల నమూనా చెక్కును అందజేశారు. కార్యక్రమంలో విశాఖపట్టణం జిల్లా కలెక్టరేట్ వీసీ హాలు నుంచి జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, డీఆర్డీఏ పీడీ ఎం.ఎస్. శోభారాణి, మైనారిటీ సంక్షేమ శాఖ ఈడీ సయ్యద్ సిరాజుల్ల, జిల్లా సమాఖ్య ప్రెసిడెంట్, సెక్రెటరీ, కోశాధికారి, వైస్ ప్రెసిడెంట్, జాయింట్ సెక్రటరీ, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# బిమహా శివరాత్రి అంటే ఏమిటి ? మహాశివరాత్రి పూజావిధానం ఎలా చేయాలి?

**ఏలే భాస్కర్ వార్త మిర్రర్ నల్లగొండ జిల్లా ప్రతినిధి...**

వేదాలు ఇతిహాస పురాణాలలో ముఖ్యమైనవి. ఋగ్వేదం చాలా గొప్పది. ఇందులో ఉన్నటువంటి రుద్రం ఇంకా గొప్పది. పంచాక్షరీలోని శివ అనే రెండక్షరాలు మరీ గొప్పవి. శివ అంటే మంగళమని అర్థం. పరమ మంగళకరమైనది శివస్వరూపం. ఆ పరమ శివుని అనుగ్రహం పొందటానికి మనం జరుపుకునే ముఖ్యమైన పండుగ మహాశివరాత్రి. పురాణాలలో చెప్పినటువంటి ఈ మహాశివరాత్రిని ప్రతి సంవత్సరం మాఘమాసం కృష్ణపక్షంలో చతుర్థశినాడు జరుపుకుంటాం.

### శివరాత్రులు ఎన్ని ?

శివరాత్రి వైదిక కాలం నాటి పండుగ. ఏడాదిలో వచ్చే శివరాత్రులు మొత్తం అయిదు. అవి : నిత్య శివరాత్రి , పక్ష శివరాత్రి , మాసశివరాత్రి , మహాశివరాత్రి , యోగశివరాత్రి. వీటిలో పరమేశ్వరుడి పర్వదినం మహాశివరాత్రి. మార్గశిరమాసంలో బహుళ చతుర్థి , అర్ధ్ర నక్షత్రం రోజున శివుడు లింగోద్భవం జరిగింది. శివునికి అతి ఇష్టమైన తిథి అది. అందుకే ఈరోజున శివుడ్ని లింగాత్మకంగా ఆరాధించిన వారెవరైనా సరై పురుషోత్తముడు అవుతాడని పురాణాల మాట. ఈ రోజున శివ ప్రతిష్ట చేసినా లేక శివకళ్యాణం చేసినా ఎంతో శ్రేష్ఠం. మహాశివరాత్రి రోజు తనను పూజిస్తే తన కుమారుడైన కుమారస్వామి కన్నా ఇష్టులవుతారని శివుడు చెప్పడాన్ని బట్టి ఈ విశిష్టత ఏంటో అర్థం చేసుకోవచ్చు. త్రయోదశినాడు ఒంటిపొద్దు ఉండి చతుర్థశినాడు ఉపవాసం ఉండాలి. అష్టమి సోమవారంతో కూడి వచ్చే కృష్ణ చతుర్థశి నాటి మహాశివరాత్రి మరింత శ్రేష్టమైందంటారు. లింగోద్భవ కాలం ప్రకారం జన్మాష్టమి నుంచి 180 రోజులు లెక్కిస్తే శివ రాత్రి వస్తుంది. రూపరహితుడైన శివుడు , జ్యోతిరూపంలో , లింగాకారంగా అవిర్భవించిన సమయం కనుక శివరాత్రిని లింగోద్భవకాలం అంటారు. ఈ పరమేశ్వరుడి 64 స్వరూపాలలో లింగోద్భవమూర్తి చాలా ముఖ్యమైనది. అర్థరాత్రి పన్నెండు గంటలకు లింగోద్భవ సమయమని పురాణాలలో చెప్పారు. ఋగ్వేదం ప్రకారం భక్తజనులు ఆరోజు నిద్ర పోకుండా మేల్కొని ఉపవాసముండి , మహాలింగ దర్శనం చేస్తారు. ఉపవాస దీక్ష స్త్రీలు , పురుషులు కూడా ఆచరించదగినదే. ప్రపంచమంతా శివ శక్తిమయమని తెలుసుకోవాలి. శివలింగానికి ప్రణవానికి సామ్యముందంటారు. ఆ పంథాలో చూస్తే ఈ శివలింగం ఆరువిధాలు ఇలా ఒక్కొక్క విధానంలో ఆరేసి లింగాలు ద్వివిదా ద్వాదశలింగాలుగా చెప్పబడుతున్నప్పటికీ , శివాగమాలరీత్యా మాత్రం ఆచార గర్వాది లింగాలే సరియైనవి కనుక ఈ ఆరులింగాలనే అనుదినం ఆరాధించాలి. పరమశివుడు శివరాత్రి పర్వదినమున ఎన్నో విధాలుగా ఆలంకరింపబడతాడు. ఆ స్వరూపాలలో విభూతిధారణ ఒకటి. విభూతి అంటే ఐశ్వర్యం. అది అగ్నిలో కాలిన శుద్ధమైన వస్తువు. ఈశ్వరుడు ఒంటి నిండా విభూతి అద్దుకుంటాడు. రెండవది రుద్రాక్ష. రుద్రాక్ష అంటే శివుని మూడవ కన్ను. అందరు దేవతలలో ఫాలభాగంలో కన్ను గలవాడు ఆయన ఒక్కడే. మూడవది పంచాక్షరి జపం. పంచాక్షరీ మంత్రోపదేశం లేనివారు శివనామాం జపిస్తే చాలు. నాలుగవది మారేడు దళాలతో శివున్ని పూజించడం. శివునికి మూడు దళాలుంటాయి. అయిదవది అంతరంగంలో శివ స్వరూపాన్ని ఎల్లవేళలా స్మరిస్తూ ఉండాలి. శివరాత్రి రోజున సాయంకాల సమయాన్ని ప్రదోషం అంటారు. త్రయోదశి వాటి సంధ్యాకాలం మహా ప్రదోషం. ప్రదోష సమయంలో శివస్మరణ , శివదర్శనం విధిగా చెయ్యాలి. వేదాలన్నింటికీ తాత్పర్యం ఓంకారం. ఆ ఓంకార స్వరూపమే పరమేశ్వరుడు. 'శివ' శబ్దాన్ని దీర్ఘంతీస్తే 'శివా' ఆవుతుంది. అది అమ్మవారి పేరు ఈ స్వరూప ధ్యేయమే జగత్తుకు తల్లిదండ్రులు. పార్వతీపరమేశ్వరులు , సూర్యుడు , అగ్ని ఈ మూడింటిలోను శివుడుంటాడు. పరమ శాంతినిచ్చేది శివనామస్మరణమే. శివస్మరణకు అందరూ అర్హులే. పరమ శివునికి చాలా ప్రీతికరమైనటువంటి తిథి నక్షత్రాలలో ఏకాదశి. ఈ తిథి నెలలో రెండుసార్లు వస్తుంది. ఒకసారి పార్వతీదేవి పరమశివుని దగ్గర శివరాత్రి గురించి ఆడుగుతుంది. అప్పుడు శివుడు శివరాత్రి ఉత్సవం తనకెంతో ఇష్టమనీ , ఇంకేమి చేయకుండా ఆ రోజు ఒక్క ఉపవాసమున్నాసరే తానెంతో సంతోషిస్తానని చెబుతాడు. ఆయన చెప్పిన దాని ప్రకారం , ఆ రోజు పగలంతా నియమనిష్ఠతో ఉపవాసంతో గడిపి , రాత్రి నాలుగు జాముల్లోనూ శివలింగాన్ని మొదట పాలతో , తర్వాత పెరుగుతో , ఆ తర్వాత నేతితో , ఆ తర్వాత తేనెతో అభిషేకిస్తే శివునికి ప్రీతి కలుగుతుంది. మరునాడు బ్రహ్మవిధులకు భోజనం పెట్టి తాను భుజించి శివరాత్రి వ్రత సమాప్తి చేయాలి. దీనిని మించిన వ్రతం మరొకటి లేదంటాడు పరమశివుడు. మామూలుగానైతే ఏ మాసమైనా కృష్ణపక్ష చతుర్దశిని శివరాత్రిగా భావిస్తారు. కానీ , ఫాల్గుణ మాసపు చతుర్దశికి ప్రత్యేకమైన మహత్తు ఉంటుంది. అందుకే శివరాత్రిని ఆ రోజున బ్రహ్మాండంగా చేసుకుంటారు. మహాశివుడంటే అందరికి తెలుసు. కాని , రాత్రి అంటే ప్రత్యేకార్థము చాల మందికి తెలియదు. "రా" అన్నది దానార్థక ధాతు నుండి "రాత్రి" అయిందంటారు. సుఖాన్ని ప్రదానం చేసేదాన్నే రాత్రి అంటారు. ఋగ్వేద – రాత్రి సూక్తం తాలూకు యూప మంత్రంలో రాత్రిని ప్రశంసిస్తూ ఇలా చెప్పబడింది – హే రాత్రే !

**అక్లిష్టమైన తమస్సు మా దగ్గరికి రాకుండుగాక ! వగైరా**

**'ఉప మాపేపిశత్తమః కృష్ణం వ్యవక్తమస్థిత్!**

**ఉష ఋణేవ యాతయఎం'**

నిజంగానే రాత్రి ఆనందదాయిని అన్నింటికి ఆశ్రయం ఇవ్వగలది. అందుకే రాత్రిని ప్రశంసించటం జరిగింది. మహాశివరాత్రి వ్రతాన్ని రాత్రిపూటే జరుపుకుంటారు. అందువల్ల కృష్ణపక్ష చతుర్దశి రోజు వచ్చిన రాత్రికి ఓ ప్రత్యేకత వుంది. చతుర్దశి రోజు ఎవరైతే శివపూజను చేస్తారో , ఆ రాత్రి జాగరణ వహిస్తారో వారికి మళ్ళీ తల్లి పాలు తాగే అవసరం రాదు. అంటే ఆ భక్తుడు జీవన్ముక్తుడు అవుతాడని స్కందపురాణంలో స్పష్టంగా చెప్పబడింది. అంతటి మహిమాన్వితమైనది శివపూజ.

**'శివంతు పూజయత్వా యోజా గర్తిచ చతుర్దిశీం!**

**మాతుః పయోధర రసం నపిబేత్ స కదాచన!!'**

అందుకేనేమో గరుడ , స్కంద , పద్మ అగ్ని మొదలైన పురాణాల్లో దీనిని ప్రశంసించడం




జరిగింది. వర్ణనలలో కొంత తేడా వుండొచ్చు. ప్రముఖ విషయం ఒకటే. ఏ వ్యక్తి అయితే ఆ రోజు ఉపవాసం చేసి , బిల్వ పత్రాలతో శివపూజ చేస్తారో , రాత్రి జాగరణ చేస్తారో వారిని శివుడు నరకాన్నుండి రక్షిస్తాడు. ఆనందాన్ని , మోక్షాన్ని ప్రసాదిస్తాడు. వ్రతం చేసే వ్యక్తి శివమయంలో లీనమైపోతాడు. దానము , తపము , యజ్ఞము , తీర్థయాత్రలు , వ్రతాలు లాంటివెన్ని కలిపినా మహాశివరాత్రికి సరితూగలేవు. మహాశివరాత్రి రోజు ఉపవాసము , జాగరణ శివపూజ ప్రధానమైంది. అసలు వీటికి తాత్విక అర్థాలెన్నో ఉన్నాయి. అసలు వ్రతం గురించి భిన్న భిన్న గ్రంథాల్లో భిన్నార్థలు గోచరిస్తున్నాయి. వైదిక సాహిత్యంలో దీని అర్థం %––% వేద బోధితమని , ఇష్ట ప్రాపకర్మ అని వుంది. దార్శనిక గ్రంథాల్లో లి'అభ్యుదయ ' మని , ' నిః శ్రేయస్సు ' కర్మ అని , అమరకోశంలో వ్రతమంటే నియమమని వుంటే పురాణాల్లో మాత్రం ధర్మానికి పర్యాయవాచిగా ఉపయోగించబడింది. అన్నింటిని కలుపుకుంటే %––% వేదబోధిత అగ్నిహోత్రాది కర్మ , శాస్త్ర విహిత నియమాది , సాధారణ లేక అసాధారణ ధర్మమే వ్రతమని చెప్పవచ్చు. సులభంగా చెప్పుకోవాలంటే కర్మ ద్వారా ఇష్ట దేవుడి సామీప్యాన్ని పొందటమే అని అనవచ్చు. మహాశివరాత్రి వ్రతం రోజు ఉపవాసానికి చాలా ప్రాముఖ్యత నిచ్చారు. అలా అని 'తిథితత్వం' లో చెప్పబడింది. ఈ గ్రంథంలో భగవాన్ శంకరుడు ఇలా అన్నట్లు వుంది. – ' మీరు స్నానం చేసినా , మంచి వస్త్రాలు ధరించినా , ధూపాలు వెలిగించినా , పూజ చేసినా , పుష్పాలంకరణ చేసినా వీటన్నిటికంటే కూడా ఎవరైతే ఉపవాసం చేయగలరో వారంటేనే నాకిష్టం' అంటాడు శివుడు.

### ఉపవాసం అంటే ఏమిటి ?

దగ్గర వసించటం , నివశించటం , ఉండటాన్ని ఉపవాసమంటారు. వ్రతం చేసేవారి ఇష్టదైవం దగ్గర ఉండటమే ఉపవాసం %––% ఉపవాసమంటే ఇంతేనా అని పెదవి విరిచే వారికోసమే ఈ శ్లోకం.

**'ఉప – సమీపే యో వాసః జీవాత్మ పరమాత్మనోః**

**ఉపవాసః సవిఘ్నేయ సర్వభోగ వసర్జిత్: ' (వరాహోపనిషత్తు)**

**భవిష్య పురాణంలో కూడా అలాగే చెప్పబడింది.**

**ఉపావృత్తస్య పాపేభ్యోయస్సు వాసో గుణైః సహా!**

**ఉపవాసః స విఘ్నేయ సర్వభోగ వివర్జిత్:**

మహాశివరాత్రి వ్రతంలో జాగరణ అవసరము. వ్రతానికి యోగ్యమైన కాలము రాత్రి. ఎందుకంటే రాత్రిపూట భూత , శక్తులు , శివుడు తిరిగే సమయమన్నమాట. చతుర్దశి రాత్రి ఆయనను పూజించాలి. భగవాన్ శ్రీకృష్ణుడు గీతలో ఇలా స్పష్టంగా చెప్పాడు. లి'సమస్త ప్రాణుల నిగ్రహ పురుషుడు రాత్రి కాలంలో మేల్కొని తిరుగుతుంటాడు. అతనిలోని ప్రాణులన్నీ జాగృతంగా ఉంటాయి. అంటే భోగ , సంగ్రహంలో మునిగి ఉంటారు. తత్వాన్ని అర్థం చేసుకోగల మునులు దృష్టిలో రాత్రి అది.

**'యానిశా సర్వ భూతానం తస్యాం జాగర్తి సమ్యమీ**

**యస్యాం జాగృతి భూతాని సానిశాపశ్యతో మునే '**

విషయాసక్తుడు నిద్రలో వుంటే అందులో నిగ్రహస్తుడు ప్రబుద్ధంగా ఉన్నాడు. అందువల్ల శివరాత్రి రోజు జాగరణ ముఖ్యమన్నమాట. శివునితో ఏకీకరణమవటమే నిజమైన శివ – పూజ. ఇంద్రియాభిరుచుల్ని నిరోధించి పూజించటమే శివవ్రతము.

శివరాత్రి ఎలా చేసుకోవాలంటే – గరుడ పురాణంలో ఇలా వుంది – త్రయోదశి రోజునే శివ –సన్మానము గ్రహించి , వ్రతులు కొన్ని ప్రతిబంధకాల్ని గమనించాలి. అంటే కొన్ని నియమాల్ని మనసులో నిర్ధారించుకుని పాటించాలి. మీ ప్రకటన ఇలా ఉండాలి %––% 'హే మహాదేవా ! నేను చతుర్దశి రోజు జాగరణ చేస్తాను. నా భక్తి సామర్థ్యాన్ని బట్టి దాన , తప , హోమాన్ని చేయగలను. నేను ఆ రోజు నిరాహారిగా ఉంటాను. రెండవరోజు మాత్రమే తింటాను. ఆనంద , మోక్షాలను అనుగ్రహించు శివా !"

వ్రతం చేశాక గురువు దగ్గరికి వెళ్ళాలి. పంచామృతంతో పాటు పంచగవ్యాలును (అంటే అయిదు విధములైన గో సంబంధిత వస్తువులు– ఆవు పేడ– ఆవు పంచకం , ఆవుపాలు , ఆవు పెరుగు , ఆవునెయ్యి) శివలింగాన్ని అభిషేకం చేయించాలి. అభిషేకం చేస్తున్న సమయంలో 'ఓం నమః శివాయ' అనుకుంటూ జపించాలి. చందన లేపనంతో ప్రారంభించి అన్ని ఉపాచారాలతో పాటూ శివపూజ చేయాలి. అగ్నిలో నువ్వులు , బియ్యము , నెయ్యితో కలిపిన అన్నము వేయాలి. ఈ హోమం తర్వాత పుర్ణాహుతి నిర్వహించాలి. అందమైన శివకథలు వినవచ్చు. వ్రతలు మరోకసారి రథరాత్రి మూడవ , నాల్గవ ఝాములో ఆహుతులను సమర్పించాలి. సూర్యోదయం అయ్యేంతవరకూ మౌన పాఠం చేయదలచినవారు 'ఓం నమః శివాయ అంటూ భగవాన్ శివుని స్మరిస్తూ ఉండాలి.

ఆయనను భక్తులు కోరుకునేది ఏమిటంటే %––% లి'పరమాత్మా ! మీ అనుగ్రహంతో నేను నిర్విఘ్న పూజ కొనసాగించి పూర్తి చేసాను. హే లోకేశ్వరా ! శివ %––% భవా ! నన్ను క్షమించు. ఈ రోజు నేను అర్జించిన పుణ్యమంతా , మీకు అర్పితం గావించినదంతా మీ కృపతోనే పూర్తి చేశాను. హే కృపానిధీ ! మా పట్ల ప్రసన్నులు కండి ! మీ నివాసానికి వెళ్ళండి. మీ దర్శనమాత్రము చేతనే మేము పవిత్రులం అయ్యాము.

అటు తర్వాత శివ భక్తులకు భోజనము. వస్త్ర , ఛత్రములు ఇవ్వాలి. నిజానికి లింగోద్భవమైన అర్థరాత్రి సమయం ప్రతిరోజూ వస్తుంది కనుక ప్రతిరోజూ శివరాత్రే. ప్రతిక్షణం శివస్మరణయోగ్యమే. అయితే కృష్ణపక్ష చతుర్దశి శివునికి ఇష్టమైన రోజు కనుక ప్రతినెలా వచ్చే ఆ రోజును మాసశివరాత్రి అన్నారు. అందులోనూ మాఘ బహుళ చతుర్దశి ఆయనకు మరీ మరీ ప్రీతి కనుక ఆ రోజున మహా శివరాత్రి జరుపు కుంటున్నాం. ఆ రోజు ఉదయం స్నానాదికాలం తర్వాత వీలైన శివాలయాన్ని దర్శించి , అవకాశం లేకపోతే , ఇంటివద్దే ఉమామహేశ్వరులను శివప్రీతికరమైన పువ్వులతో , బిల్వదళాలతో అర్చించాలనీ , శక్తికొలదీ పాలు , గంగోదకం , పంచామృతాదులతో లింగాభిషేకం చేయాలనీ , ఉపవాస , జాగరణ శివస్మరణలతో రోజంతా గడిపి మరునాడు ఉత్తమ విప్రులకు , శివభక్తులకు భోజనం పెట్టాలని వ్రత విధానన్ని బోధించారు.

శివరాత్రికి లింగోద్భవకాలమని కూడా పేరు. ఆ రోజు అర్థరాత్రి జ్యోతిర్మయమైన ఒక మహాలింగంగా శివుడు ఆవిర్భవించాడు. పరమేశ్వరుడు లోకానికి తన స్వరూప దర్శనం చేయించి జగత్తంతా దేదీప్యమానం చేసిన ఆ సమయంలో మనం నిద్రపోవడంలో అర్థం లేదు. అందుకే శివరాత్రి జాగరణకు అంత ప్రాధాన్యం. ఆ రోజు అభిషేకాదులతో శివుని పూజించి ఉపవాసముండి రోజంతా శివనామస్మరణంతో గడపడంలోని ఉద్దేశం మన తనువునూ , మనసునూ కూడా శివార్పితం , శివాంకితం చేయడానికే. శివమంటే జ్ఞానమే. జన్మ పరంపర శృంఖాలాలను తెంచి నిత్యానంద ప్రదమైన మోక్షాన్ని అందించే శక్తి ఆ జ్ఞానానికే ఉంది. శివరాత్రినాడు పధ్నాలుగు లోకాలలోని పుణ్యతీర్థాలు 'బిల్వ' మూలంలో ఉంటాయనీ , శివరాత్రినాడు ఉపవసించి ఒక్క బిల్వమైన శివార్పణ చేసి తరించమని శాస్త్రం చెబుతోంది. కనీసం జన్మకొక్క శివరాత్రి అయినా చేయమని పెద్దలు చెబుతుంటారు. సమస్త ప్రాణికోటిలో సూక్ష్మజ్యోతిరూపంలో ఉండే శివుడు భూమిపై పార్థివలింగంగా ఆర్చింపబడుతుంటాడు. శివరాత్రినాడు ఫలం , ఒక తోటకూర కట్ట అయినాసరే శివార్పణం అని దానం చేయడం ముక్తిదాయకం. కలిగినవారు వారి వారి శక్తి అనుసారం బంగారం , వెండి కుందులలో ఆవునేతి దీపం వెలిగించి ఓ పండితునికి సమర్పిస్తే అజ్ఞానంధకారం నశిస్తుందని పెద్దలవాక్కు. శివరాత్రినాడు ఉపవసించి త్రికరణ శుద్ధిగా శివుని ఆరాధిస్తే , ఒక సంవత్సర కాలం నిత్యం శివార్చన చేసిన ఫలం కలుగుతుందని సాక్షాత్తు శంకరుడు బ్రహ్మదేవునికి చెప్పినట్లు పెద్దలవాక్కు

### ప్రదక్షణ విధులు

శివాలయములో ప్రవేశించిన తర్వాత నందికి ఏ ప్రక్కనుంచి లోపలకు వెళ్తారో ఆ ప్రక్కనుంచి మాత్రమే , వెనక్కి రావాలి. శివలింగం , నందీశ్వరుల మధ్య నుంచి రాకూడదు. ఇలావచ్చినా పుణ్యం రాదు సరి కదా పూర్వ జన్మలోని పుణ్యం కూడా పోతుంది.

### బిల్వ దళం ప్రాముఖ్యత:



బిల్వం లేదా మారేడు దళం అంటే శివుడికి మహా ఇష్టం. బిల్వ దళం మూడు అకుల్ని కలిగి ఉంటుంది. ఇందులో కుడి ఎడమలు విష్ణు , బ్రహ్మలైతే మధ్యలో ఉండేది శివుడు. మారేడుకే శివప్రియ అని మరోపేరు ఉంది. బిల్వదళం పొరబాటున కాలికి తగిలితే ఆయుష్షు క్షీణిస్తుందంటారు. ఇది శివుడి అజ్ఞ. బిల్వం ఇంటి అవరణంలోని ఈశాన్యంలో ఉంటే ఐశ్వర్యం. తుర్పున ఉంటే సౌఖ్యం. పశ్చి మాన ఉంటే సంతానాభివృద్ధి. దక్షినాన ఆపదల నివారణ. వసంతం , గ్రీష్మంలో బిల్వంతో శివున్ని పూజిస్తే అనంతకోటి గోదాన ఫలితం కలుగుతుంది.

# శివరాత్రి సందర్భంగా శాశ్వత మహాహోమశాల నిర్మాణం





### భక్తులతో దర్శించిన మహర్షి



చౌటుప్పల్, వార్త మిర్రర్ : శివరాత్రి రోజు శ్రీచక్ర సహస్ర కుండాత్మక హోమం చేయుటకు రమణేశ్వరంలో మహాహోమశాల నిర్మాణం పూర్తయి హవనం నిర్వహించుటకు ముస్తాబై సిద్ధంగా ఉన్నది. ఈరోజు 45 ప్రతిష్ఠిత శివలింగాలకు దాతలతో అభిషేకం, అలంకరణ చేసి మహర్షి దాతలలో ఉత్సాహం కల్పించి ఆనందింపజేశారు. సాయంత్రం ప్రతిష్ఠిత 80 విగ్రహాల అలంకరణ చేసి దాతలందరూ సామూహికంగా దర్శించి తన్మయులైనారు. రేపు శివరాత్రి రోజున రమణేశ్వరం 11 ఉపాసనలు 11 పర్యాయాలు భక్తజనులు చేయుటకు సర్వం సిద్ధంగా ఉందని, రాబోయే 50 వేల భక్తులకు, అల్పాహారం, మజ్జిక, టీ, కాఫీలు 24 గంటలు ఉచితంగా వితరణ చేయుటకు ప్రణాళికలు పూర్తయినాయని, భక్తులకు ఇబ్బంది కలుగకుండా శివలింగాలకు, అభిషేకం చేసుకోవడానికి ద్రవ్యాలను సిద్ధంగా ఉంచడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయినాయి. శివరాత్రికి నాగిరెడ్డిపల్లి లోని రమణేశ్వరం మరో కైలాసాన్ని తలపించే విధంగా సర్వాంగ సుందరగా అలంకరించబడినది. భక్తులు క్రమశిక్షణతో మెలగి ప్రశాంతముగా శివరాత్రి ఉత్సవాలలో పాల్గొని శివశక్తి శిరిడి సాయి నాథుల అనుగ్రహం పొందగలరని మహర్షి ఉద్బోధించారు.





## ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పాఠశాలలకు వెళ్తున్న విద్యార్థులు

### రోడ్డు వెడల్పు లేక.. ఇబ్బందులు పడుతున్న వాహన దారులు

నడిగూడెం,మార్చి 7(వార్త మిర్రర్)

ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పాఠశాలలకు వెళ్తున్న సంఘటన మండల కేంద్రం లోని చాకిరాల గ్రామ శివారు లోని సాగర్ ఎడమ కాల్వ దగ్గర నిత్యం కనిపిస్తుంది. మండలం కేంద్రం లోని ప్రైవేట్ పాఠశాలల బస్సు లు, కరివిరాల గ్రామం లోని మోడల్ స్కూల్ కు వెళ్లే ఆర్టీసి బస్సు లలో నిత్యం వందల సంఖ్యలో విద్యార్థుల ప్రయాణం చేస్తుంటారు.సాగర్ ఎడమ కాల్వ బ్రిడ్జి కి ఇరువైపులా 300 మీటర్ల వరకు రోడ్డు ఇరుకుగా ఉండటం తో పాటు మూల మలుపు లు ఉండటం తో ఎదురుగా ఏ వాహనం వచ్చిన రోడ్డు క్రిందకు దిగాల్సిందే అలాంటి సమయం లో డ్రైవర్లు నిర్లక్ష్యం గా వాహనం నడిపితే విద్యార్థుల ప్రాణాలు గాలి లో కలిసి పోవాల్సిందే...ఇప్పటికైనా ఆర్అండ్ బి అధికారులు స్పందించి ఎలాంటి పెను ప్రమాదాలు జరగకముందే రోడ్డు వెడల్పు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు,వాహన దారులు,ప్రజలు కోరుకుంటున్నారు. అధికారులు స్పందిస్తారా..? పోయే ప్రాణాలు మావి కాదు అనుకోని పట్టించుకోకుంట ఉంటారా చూడాలి మరి..!



## ఈ నెల 11న విశాఖకు తెలంగాణ సీఎం రేవంత్

విశాఖపట్నం.తెలంగాణ సీఎం రేవంత్రెడ్డి ఈ నెల 11న విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించే బహిరంగ సభలో ఆయన పాల్గొనసున్నారు. ఇదే సభలో ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల, ఇతర పార్టీ సీనియర్ నేతలు పాల్గొంటారు. అయితే ఈ సభలో రేవంత్ ఇచ్చే ప్రసంగంపై ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

## గృహ జ్యోతి పథకానికి అర్హులై ఉండి అమలు కాని వారు అప్లై చేసుకోండి

### కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కంచి రాములు



వలిగొండ వార్త మిర్రర్ మార్చి 7యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల మదిరె గోలిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కంచి రాములు మీడియాతో మాట్లాడుతూ, గృహజ్యోతి పథకానికి అర్హులై ఉండి జీరో బిల్లు రానివారు స్థానిక ఎంపీడీవో ఆఫీస్ నందు తెల్లరేషన్ కార్డు,ఆధార్ కార్డు,విద్యుత్ కనెక్షన్ నెంబర్ జత చేసి ఏ ఈ ఓ %ఽ%ఈ ఆర్ ఓ ఆఫీసులో నమోదు చేసుకొని రసీదు పొందవచ్చును, తెలంగాణ గవర్నమెంట్ ఇటువంటి అద్భు తమైన పథకాలను ప్రవేశపెట్టి అర్హులైన బీద మధ్యతరగతి కుటుంబాల వారికి చేయూతనిస్తూ,వారందరికీ ఉచిత పథకాలను అమలు చేస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.అర్హులైన వారందరూ ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుతున్నారు.

## బీజేపీ మండల అధ్యక్షులుగా ఎన్నికైన బోళ్ళ సుదర్శన్



వలిగొండ వార్త మిర్రర్ మార్చి 7 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల భారతీయ జనతా పార్టీ నూతన మండల అధ్యక్షులుగా బోళ్ల సుదర్శన్ ను జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ కి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు,బూర నరసయ్య గౌడ్, బందారపు లింగస్వామి గౌడ్,సి ఎన్ రెడ్డి,దంతూరి సత్తయ్య గౌడ్,ఏలేచంద్రశేఖర్,రాచకొండ కృష్ణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది,రానున్న ఎంపీ ఎన్నికల్లో బిజెపి పార్టీని అధికారంలోకి తీసుకురావడం కోసం తన వంతు కృషిగా పనిచేస్తానని అందరికీ అందుబాటులో ఉంటూ రాష్ట్ర జిల్లా శాఖ పిలుపుమేరకు పనిచేస్తానని వారు అన్నారు.క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని వారు అన్నారు.వీరు విద్యార్థి దశలో ఏ బీ వీ పి పట్టణ అధ్యక్షుడిగా పనిచేస్తూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు,విద్యార్థి హక్కుల కొరకు పోరాటం చేయడం జరిగింది. బిజెపి పట్టణ అధ్యక్షుడిగా, బీజేవైఎం జిల్లాకోశాధికారిగా,బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులుగా పలు పదవులలో పనిచేయడం జరిగింది.



## ఆర్థిక సహాయం అందజేత

### అందజేసిన ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి

వలిగొండ వార్త మిర్రర్ మార్చి 7 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన బండారురామయ్య(పెద్ద మేతర్) అనారోగ్య కారణాలతో కాకతీయ హాస్పటల్లో చికిత్స పొందుతున్నారు,అనే విషయం తెలుసుకున్న ఏ జే ఆర్ వారి కుటుంబ సభ్యులకు ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డిసహ కారంతో 10,000/ పది వేల రూపాయలుఆర్థికసహాయంఅందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏ జే ఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు అత్తిలి విమల

విశాఖపట్నం:- లౌకిక ప్రజాస్వామ్యన్నీ పరిరక్షణకు, మహిళా హక్కుల రక్షణకు, మనువాద రాజకీయాలను ఎదుర్కొనేందుకు మహిళలు నడుం బిగించాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు అత్తిలి విమల పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య విశాఖ జిల్లా సమితి అధ్వర్యంలో ప్రదర్శన, మానవహారం నిర్వహించారు.ఈ సందర్భంగా విమల మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా జీవీఎంసి గాంధీ విగ్రహం నుండి గురువార విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు విమల మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న మహిళా హక్కులను నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, ఆర్ఎస్ఎస్ వ్యవస్థలు వ్యవహరిస్తున్న తీరువల్ల హక్కులు ఆరించబడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తున్నాయి. 77 ఏళ్ల స్వతంత్ర భారతావనిలో నేటికీ మహిళలు హింసకు గురవుతున్నారని సమాజంలో సగ భాగం ఉన్నటువంటి మహిళలు ద్విజాతి పౌరులుగానే చూడబడుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలను ఓటు బ్యాంకుగా చూస్తున్నారు తప్పించి నిర్ణయాధికారంలో మహిళలను భాగస్వాములు చేయడం లేదని ఆరోపించారు. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తున్న ఆచరణలో రావడం లేదని, నిజంగా బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే రానున్న ఎన్నికల్లో 33 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. మద్య నిషేధం మరిచిన జగనన్నలి తాము అధికారంలోకి రాగానే రాష్ట్రంలో దశలవారీగా మద్యనిషేదం అని ప్రలోభాలు పలికి మహిళా ఓట్లతో గద్దెనెక్కిన వై ఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టగానే మద్యనిషేదం ఆటకెక్కించి మద్యాన్ని ఏరులై పారిస్తున్నారని విమర్శించారు. మద్యం మత్తులో మహిళలపై అత్యాచారాలు, దాడులు




పెరుగుతున్న,చెల్లమ్మ అక్కల తాళిబొట్లు తెగుతున్న జగనన్నను పట్టడం లేదుగాధ మద్యంను ప్రధాన ఆదాయ వనరుగా చేశారని ఆరోపించారు.మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్న బీజేపీమతోన్మాదాన్ని రెచ్చగొడుతూ కులాలు, మతాలు మధ్య చిచ్చు పెట్టి ప్రజలను భయాందోళనకు గురిచేస్తు బీజేపీ పరిపాలన చేస్తోందని, మనుధర్మాన్ని, సనాతన ధర్మాన్ని పెంచిపోసిస్తూ మహిళలను వంటింటికే పరిమితం చేయడానికి బీజేపీ విధానాలు ఉన్నాయని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు వారి మేనిఫెస్టోలో మద్య నిషేధం అంశాన్ని చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు కె. వనజాక్షి ప్రధాన కార్యదర్శి ఎంపి బేగం, ఉపాధ్యక్షురాలు ఏ దేవుడమ్మ, అన్నపూర్ణ, సహాయ కార్యదర్శులు, గాయత్రి అరుణ, కోశాధికారి జి జయ ,బి పుష్పలత ,మస్తాన్ బి బి, పద్మ నుకాలమ్మ, కె.రజని తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే పార్లమెంట్ ఎన్నికలల్లో బిజెపికి ఓటు వేసి నరేంద్ర మోడీ కి మద్దతు పలకాలి

### ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ త్వరలోనే సాధించుకోబోతున్నాం

### ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ

నల్లగొండ జిల్లా వార్తా మిర్రర్ ప్రతినిధి.నల్లగొండ జిల్లా కేంద్రంలోనీ స్థానిక అంబేద్కర్ భవన్లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల నల్లగొండ పార్లమెంటు స్థాయి సన్నాహక సదస్సు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్ మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వ్యవస్థాపక అధ్యక్షులు సామాజిక ఉద్యమాల పితామహుడు మందకృష్ణ మాదిగ హాజరై మాట్లాడుతూ... భారతదేశానికి స్వాతంత్రం రాకముందే దళితులలో వెనుకబాటు తనం ఉందని అణచివేయబడ్డదని, ఆనాటి నుండి నేటి వరకు దళితుల్లో అసమానతలు ఉన్నాయని అందుకే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ రిజర్వేషన్ల కోసం బ్రిటిష్ వారితో కలిసి ఉద్యమించి రిజర్వేషన్లు సాధించారని మందకృష్ణ మాదిగ అన్నారు. ఆనాటి నుండి అగ్రకుల ఆధిపత్య ధోరణి కలిగిన కొంతమంది స్వార్థపర వ్యక్తుల వల్ల దళితుల్లో అనేక అసమానతలు ఏర్పడ్డాయని వాటిని ఎదుర్కోవడానికి ఈ దేశంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఏర్పడింది అని,ఈ సంస్థ ద్వారా సమాజంలో అణగారిన కులాలకు అండగా నిలబడి ఆత్మగౌరవ అస్తిత్వ పోరాటాలు చేస్తున్నామని, గత 30 సంవత్సరాలుగా కులం పేరు చెప్పుకోలేని స్థాయి నుండి నేను మాదిగ అని, నేను బైండ్ల అని, నేను సింధు అని ఇలా తన కులం పేరుతో ఆత్మగౌరవంగా బతికే చైతన్యం ఈ దేశంలో ఎమ్మార్పీఎస్ తీసుకొచ్చిందని, అదే తరుణంలో మాదిగ దండోరా ఉద్యమం మాదిగల కోసమే కాకుండా ఎస్సీలలో ఉండబడే 59 ఉపకులాలకు న్యాయం జరిగే విధంగా గత నాలుగు సంవత్సరాల వర్గీకరణ ఫలాలు సమానంగా అందాయని వర్గీకరణ ద్వారా జాతి బిడ్డల భవిష్యత్తు మారుతుందని అందుకు సుదీర్ఘకాలంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ లక్ష్యంగా పనిచేస్తున్నామని ఇది ప్రపంచంలోనే, దేశంలోనే గర్వించదగ్గ ఒక కుల ఉద్యమం అద్భుతంగా నడుస్తుందని భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ వచ్చి రిజర్వేషన్ల వర్గీకరణ కట్టుబడి ఉందని బిజెపి ప్రభుత్వం మీకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు అని మందకృష్ణ అన్నారు.వర్గీకరణ త్వరలోనే జరగాలని ఒక కమిటీని కూడా వేశారని అది సుప్రీంకోర్టులో చర్చ జరిగే విధంగా గత నెలలో వారం రోజులపాటు చర్చలు జరిగాయని త్వరలోనే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ లక్ష్యం నెరవేరబోతుందని, కాబట్టి కట్టుబడి ఉన్న బిజెపి ప్రభుత్వానికి నరేంద్ర మోడీ కి అండగా



ఉండాలని మన కృతజ్ఞతలు చాటాలని, అందుకే మహాజనులు అంతా బిజెపి పార్టీకే ఓటేయాలని మందకృష్ణ పిలుపునిచ్చారు. 2004 సెప్టెంబర్ 5న కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్ వర్గీకరణ రద్దు చేయించిందని, తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 ఏళ్లలో ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ కోసం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లలేదని కేసీఆర్ ప్రభుత్వం మాదిగల్ని, దళితుల్ని దగా చేసిందని కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు మనల్ని మోసం చేశాయి, గనుక వాళ్ళని నమ్మొద్దని. 30 ఏళ్ల ఉద్యమానికి నరేంద్ర మోడీ వచ్చిఈ దేశంలో ఒక కులం సామాజిక న్యాయం కోసం ఇంత గొప్ప ఉద్యమాన్ని నడిపిస్తున్న ఈ ఉద్యమానికి న్యాయం జరగట్లేదని ముందుగానే క్షమాపణ చెప్తున్నాను అని, మీకు నేను అండగా ఉంటానని మీ పోరాటంలో భాగస్వాములు అవుతానని హామీ ఇచ్చినారు. కాబట్టి ప్రజలు ప్రజాస్వామికవాదులు మహాజనులంతా సామాజిక న్యాయ పోరాటానికి అండగా నిలబడే ప్రధాని నరేంద్ర మోడీ కి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పి రాష్ట్ర నాయకులు గోడవరితి జానకి రామయ్య చౌదరి నల్లగొండ పార్లమెంటరీ సీనియర్ నాయకులు యాతాకుల రాజన్న మాదిగ, మాదిగ మహిళా సమైక్య అధ్యక్షురాలు కూరపాటి కమలమ్మ మాదిగ , మచ్చ ఏడుకొండలు మాదిగ, ఆడెపునాగార్జున మాదిగ,ఏపూరి రాజు మాదిగ,కొండపల్లి ఆంజనేయులు మాదిగ, మడుపు శ్రీను మాదిగ, బొజ్జ చిన్న మాదిగ, హెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పెరిక శ్రీనివాసులు, కందుల మోహన్, ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు మాసారం వెంకన్న మాదిగ ,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు తరి ఏడుకొండలు ములకలపల్లి రవి మాదిగ,ఎర్ర వీరస్వామి మాదిగ, శ్రీరాములు మాదిగ, చింత వినయ్ బాబు మాదిగ, నవీన్ మాదిగ, దీపంగి అర్జున్ బకరం లింగస్వామి పరమేష్, మరియు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## విశాఖ విమానాశ్రయంలో రాష్ట్ర ముఖ్యమంత్రికి ఘన స్వాగతం



విశాఖపట్నం, మార్చి 07(వార్త మిర్రర్):- అనకాపల్లి జిల్లా పిసినికాడలో ఏర్పాటు చేసిన చేయూత నిధుల విడుదల కార్యక్రమంలో పాల్గొనే క్రమంలో గురువారం ఉదయం విశాఖపట్టణం విమానాశ్రయం చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఘన స్వాగతం లభించింది. తాడేపల్లి నుంచి బయలుదేరి 10:06 గంటలకు విశాఖ విమాశ్రయం చేరుకున్నారు. విశాఖపట్టణం విమానాశ్రయం వద్ద మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, పోలీస్ కమిషనర్ డా. ఎ. రవిశంకర్, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, డీసీపీ మేకా సత్తిబాబు, జీవీఎంసీ ఏడీసీ కె.ఎస్. విశ్వనాథన్, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, డీసీసీబీ ఛైర్మన్ కోలా గురువులు, వీఎంఆర్డిఏ ఛైర్మన్ ఎస్. చంద్రమౌళి తదితరులు ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛాలు అందజేసి ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి 10:18 గంటలకు బయలుదేరి హెలికాప్టర్ ద్వారా అనకాపల్లి జిల్లా కశింకోట ఎంపీడీవో కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకున్నారు.ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, రాజ్య



## అట్రాసిటీ ద్వారా రజక వృత్తి మహిళలకు భద్రతా?యం.నర్సింగరావు

### తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి

### బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ కి మెమోరండం అందజేత

హైదరాబాద్,మార్చి 7(వార్త మిర్రర్ ):హైదరాబాద్ బీజేపీ పార్టీ ఆఫీసులో బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ ని మర్యాద పూర్వకంగా కలిసిన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నర్సింగరావు మాట్లాడుతూ చెరువుల్లో,అపార్ట్మెంట్ లలో ఇండ్లలో ఉతికే రజక వృత్తి మహిళలకు భద్రత లేదన్నారు. అంతేకాకుండా కొన్ని సందర్భాల్లో ఇండ్లలో ఆభరణాలు వస్తువులు దొంగలించారని చెయ్యని నేరాలకు బలైతున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. వృత్తి మహిళలలపై వెక్కిలిచేష్టలు చేయడం వల్ల మానసికంగా ఎంతో క్షోభ అనుభవిస్తున్నారని వాపోయారు. కావున వీటన్నింటికీ పరిష్కారం రజక కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చితే అట్రాసిటీ చట్టం ఉండటంచేత మహిళలకు భద్రత దొరుకుతుందన్నారు. ఒకే దేశం ఒకే కులం ఒకే వృత్తి ఉన్నప్పుడు భిన్న రిజర్వేషన్లు ఉండటంచేత ఆర్థిక అసమానతలు ఏర్పడతాయని అన్నారు.మేడంకు మెమోరండం అందజేస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా దృష్టికి తీసుకెళ్లాలని కోరగా తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



## మహిళలే మహారాణులు ఘనంగా మహిళదినోత్సవ వేడుకలు

### మహిళ సోదరిమణులను సన్మానించిన ఎంపీపీ వుట్కూరి వెంకట రమణారెడ్డి

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి మార్చి 7 మహిళ దినోత్సవం పురస్కరించుకొని ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాలమేరకు మహిళా వేడుకలను ఎంపీపీ వుట్కూరి వెంకట రమణారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు ఆట పాటలతో హెూరెత్తించారు. అనంతరం ఆయా శాఖలకు చెందిన మహిళ అధికారులు, సిబ్బంది, మహిళా సంఘ సభ్యులు వారి యొక్క భావాలను సభ్యులందరితో కలిసి పంచుకున్నారు. అనంతరం ఎంపీపీ వుట్కూరి వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ నారి శక్తి లేనిదే సృష్టి లేదన్నారు. స్త్రీలను గౌరవించినప్పుడే నిజమైన మహిళా సాధికార ఉంటుందని, ప్రతి ఒక్కరూ స్త్రీలను గౌరవించాలని సూచించారు.మహీళ లు ఎక్కడ కూడా తలవంచకుండా ధైర్యంగా రాజకీయాల్లో,సమాజ సేవలో, అన్ని రంగాల్లో ముందుండాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలకే ప్రాధాన్యం ఇస్తుందని,ఆరు గ్యారంటీలు మహిళల కోసమే ప్రవేశపెట్టారన్నారు.ప్రతి మహిళ జీవితంలో వెలుగులు నింపాలనే లక్ష్యంతోనే సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టమన్నారు.అనంతరం మహిళ సోదరీమణులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి శ్రీనివాసమూర్తి, ఎం పి ఓ మీర్జా, ఎపిఎం వాణీశ్రీ, ఎంపీటీసీలు వొగ్గు నరసయ్య యాదవ్, సింగిరెడ్డి శ్యామలాదేవి ,తీగల పుష్పలత, కాతసుమలత మల్లేశం ,ఏ ఈ సురేష్ రెడ్డి, వెటర్నరీ డాక్టర్ సతీష్,గుర్రం సందీప్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, మహిళ సంఘ సభ్యులు, సిఏలు, విఓఎలు, తదితరులు తధితరులు పాల్గొన్నారు.

## దేవాలయం నిర్మాణానికి ఉప్పల ట్రస్ట్ ఆర్థిక సహాయం



వార్త మిర్రర్ ఆమనగల్ బలుసుల పల్లి తండా గ్రామం, కొలికిరాల తండా లో ముత్యాలమ్మ గుడి స్లాబు నిర్మాణం లో భాగంగా స్లాబ్ కు సరిపడా షీకులు, సిమెంట్ తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల చారి ట్రబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పుల వెంకటేష్ ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ కటికల శేఖర్ యాదవ్ , సింగిల్ విండో డైరెక్టర్ దేవుల నాయక్, శ్రీశైలం యాదవ్ , విటల్ ముదిరాజు , సంపత్, రాజు,కేతవత్ శ్రీను, కేతావత్ కేస్య నాయక్, కెతవత్ చంద్రు, మూడవత్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## గౌరవ డాక్టరేట్ అవార్డుకు ఎంపికైన సామాజిక ఉద్యమనేత పేట భాస్కర్



కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, మార్చి 7. జాతీయ స్థాయిలో సామాజిక ఉద్యమాలకు ఊపిరిగా నిలుస్తున్న కోరుట్ల పట్టణానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు ప్రజాసంఘాల జేఏసీ,అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ కు గౌరవ డాక్టరేట్ అవార్డు వరించింది.గత ముప్పై రెండు సంవత్సరాల క్రితం అప్పటి కరీంనగర్ ఉమ్మడి జిల్లా బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ గా ప్రారంభమైన ప్రస్థానం అక్షర జ్ఞానమే ఆయుధమంటు ప్రజాదండోర పత్రిక సంపాదకులుగా, సామాజిక, ప్రజా ఉద్యమాలతో పాటు తెలంగాణ ఉద్యమంలో సైతం ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ గా క్రియశీలకంగా వ్యవరించారు. స్థానికంగా కోరుట్ల రెవెన్యూ డివిజన్ సాధించడంలో ప్రధాన భూమిక పోసించిన తీరు ప్రజల్లో చిరస్థాయిగా నిలుస్తోంది. ప్రస్తుతం రాజ్యాంగ రక్షణే లక్ష్యంగా ప్రజలను అప్రమత్తం చేస్తూ జాతీయ స్థాయిలో చైతన్య సదస్సులు నిర్వహిస్తున్నందుకు గాను సోషల్ సర్వీస్ కేటాగిరిలో ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ నుండి ఈ డాక్టరేట్ అవార్డుకు ఎంపిక చేశారు. యూనివర్సిటీ కో-ఆర్డినేటర్ స్ఫూర్తి సర్వీసెస్ సోసైటీ ఇండియా ఎన్జీవో చైర్మన్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ ఆద్వర్యంలో ఈనెల 24న హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్లోగల సిటీ కల్చర్ ఆడిటోరియంలో అతిరథమహారధుల సమక్షంలో ఈ అవార్డు ప్రధానం చేయనున్నారని పేట భాస్కర్ తెలిపారు.



## రాష్ట్ర స్థాయి కరాటేలో బంగారు, రజత కాంస్య పతకాలు సాధించిన ఎల్ ఎఫ్ ఎస్ విద్యార్థులు

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, మార్చి 7. రాష్ట్ర స్థాయి కరాటేలో ఎల్ ఎఫ్ ఎస్ విద్యార్థులు బంగారు, రజత, కాంస్య పతకాలను సాధించారు. మార్చ్ 3న వేములవాడ జిల్లా లోని మహాలింగేశ్వరా గార్డెన్ లో 4వ తెలంగాణ స్టేట్ లెవెల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల నిర్వహించారు. ఈ కరాటే పోటీల్లో కటాస్, కుమ్మితే విభాగాల్లో కోరుట్ల పట్టణానికి చెందిన లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ విద్యార్థులు ఇందూరి హర్షిత్ (3వ తరగతి) బంగారు, రజత పతకం, కుందారపు బన్నిధర్ (5వ తరగతి) కాంస్య, రజత పతకం, జగల షణ్ముఖ తేజ (8వ తరగతి) కాంస్య, రజత పతకం సాధించారు. ఈ సందర్భంగా స్కూల్ కరెస్పాండెంట్ తుమ్మనపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పిల్లలకు విద్యతో పాటు వారి మానసిక ఉల్లాసానికి, ఆత్మరక్షణకు కరాటే లాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. అనంతరం పతకాలు సాధించిన విద్యార్థులను, కోచ్ అల్లె రమేష్ లను సన్మానించారు. ఈ కార్యక్రమం లో స్కూల్ ప్రిన్సిపాల్ సిరికొండ గంగాధర్, తుమ్మనపల్లి మనోజ్ కుమార్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ బెజ్జంకి మండల ప్రధాన కార్యదర్శిగా

### తిప్పారం మల్లేశం నియామకం

### నియామక పత్రాన్ని అందజేసిన

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్

### బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి మార్చి 7ఎమ్మెల్యే డాక్టర్ కవంపల్లి కాంగ్రెస్ సత్యనారాయణ ఆదేశానుసారం, బెజ్జంకి (పాపన్నపల్లే) గ్రామానికి చెందిన తిప్పారం మల్లేశం నీ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా గురువారం రోజున నియమించడం జరిగింది.ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ నా పై నమ్మకంతో ఈ పదవి బాధ్యతలు ఇచ్చినందుకు ఎమ్మెల్యే కి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్ కి, మండల అధ్యక్షులు రత్నాకర్ రెడ్డి కి తన పదవి కోసం,కృషి చేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ పార్లమెంట్ ఎలక్షన్లలో పార్టీ కోసం, పార్టీ అభ్యున్నతి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహంకాళి ప్రవీణ్,మండల కాంగ్రెస్ నాయకులు జెల్ల ప్రభాకర్,బెజ్జంకి ఉపసర్పంచ్ బండి వేణు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## కృతజ్ఞత సభను విజయవంతం చేయాలి

### జోగు అంజయ్య

వలిగొండ వార్త మిర్రర్ మార్చి 7 మార్చి 12 న హైదరాబాదులో జరుగు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కృతజ్ఞత సభను విజయవంతం చేయాలని భువనగిరి నియోజకవర్గ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు జోగు అంజయ్య గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు,కృతజ్ఞత సభకు ఉద్యమకారులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆయన అన్నారు.గత ప్రభుత్వం ఉద్యమకారులను విస్మరించినదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉద్యమకాలను గుర్తించడం సంతోషమని అన్నారు. ఈ సమావేశంలోబొడిగె సుదర్శన్,గంధ మల్ల మల్లమ్మ,మంటి రమేష్ ఐటిపాముల పుష్ప కదిలేని స్వామి లింగయ్య మంటి లింగయ్య మట్టి రమేష్. తదితరులు పాల్గొన్నారు.

## ఓయూలో విజయవంతంగా ముగిసిన తెలంగాణ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ అధ్యాపకుల మహా సదస్సు

### కాంట్రాక్ట్ అధ్యాపకుల రెగ్యులరైజేషన్ సమస్య

### సీఎం దృష్టికి తీసుకువెళ్తాను... ప్రొఫెసర్ కోదండరాం





సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 7... తెలంగాణ రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల రెగ్యులరైజేషన్ కొరకు డాక్టర్ ఎ. పరశురామ్ అధ్యక్షతన యూనివర్సిటీస్ టీచర్స్ అసోసియేషన్ కాంట్రాక్ట్ తెలంగాణ రాష్ట్ర%శీ% ఆధ్వర్యంలో మహాసదస్సును విజయవంతం చేశారు. ఈ మహా సదస్సుకు తెలంగాణలోని అన్ని విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి హాజరైన తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం దిశగా కృషి చేస్తానన్నారు . అధ్యాపకులందరూ ఐక్యంగా ఉండి తమ సమస్య పరిష్కారానికి ఐక్యంగా కృషి చేయాలని పేర్కొన్నారు.అనంతరం సదస్సును ఉద్దేశించి ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ అన్ని విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేస్తూ ఇక ముందట కాంట్రాక్ట్ అనే వ్యవస్థను యూనివర్సిటీలో ఉంచకూడదు అని మాట్లాడారు. కాంట్రాక్టు అధ్యాపకుల ఉద్యోగ భద్రత ప్రభుత్వం తీసుకోవాల్సిన అవసరం ఉందని, ఇది సామాజిక న్యాయం లో భాగం అన్నారు. ఇది సమాజ అవసరం అని కూడా నొక్కి వక్కానించారు విశ్వవిద్యాలయాలు సమాజానికి వెన్నెముక లాంటివని అన్నారు.అలాగే ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ ప్రభుత్వంతో మీ సమస్యను విన్నవించి మీకు న్యాయం జరిగేటట్టు చూస్తానని చెప్పాడు. ప్రొఫెసర్ పి.ఎల్ విశ్వేశ్వరరావు మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలలో కాంట్రాక్ట్ అధ్యాపకుల వ్యవస్థ కొనసాగడం దురదృష్టకరం మరియు వీళ్ళని రెగ్యులరైజ్ చేయడము రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కు అన్నారు.ప్రొఫెసర్ రమా మేల్కోటే మాట్లాడుతూ ప్రభుత్వం కాంట్రాక్ట్ అధ్యాపకులను వెంటనే రెగ్యులరైజే చేయాలని కోరారు అలాగే ఇది సామాజిక బాధ్యత అని గుర్తించారు. ఈ సదస్సులో డాక్టర్ ఎం జితేందర్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రేమయ్య, పాలమూరు యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ భూమయ్య, చేగుంటి రవికుమార్, కాకతీయ యూనివర్సిటీ నుండి డాక్టర్ సాదు రాజేష్ మరియు డాక్టర్ చిర్రా రాజు, తెలంగాణ మహిళా యూనివర్సిటీ నుండి డాక్టర్ వినీత పాండే మరియు డాక్టర్ రవికుమార్, మహాత్మా గాంధీ యూనివర్సిటీ నుండి డాక్టర్ శ్యాంసుందర్ మరియు డాక్టర్ తిరుపతి, జేఎన్టీయూ నుండి డాక్టర్ శివారెడ్డి మరియు డాక్టర్ సురేష్, జే ఎన్ ఎఫ్ ఏ యూ నుండి డాక్టర్ రామకృష్ణయ్య మరియు డాక్టర్ కాంతారెడ్డి, శాతవాహన యూనివర్సిటీ నుండి డాక్టర్ యశ్వంత్, తెలంగాణ యూనివర్సిటీ డాక్టర్ నారాయణ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ నుండి డాక్టర్ నాగరాజు, త్రిబుల్ ఐటీ బాసర నుండి డాక్టర్ శ్రీశైలం, ఉపేందర్ మరియు డాక్టర్ కృష్ణ కృష్ణ ప్రసాద్, ఈ సదస్సుకు టీ అట్ట అధ్యక్షులు డాక్టర్ రామేశ్వర్, తూటా ఓయూ ప్రెసిడెంట్ డాక్టర్ ఉపేందర్, ఓయూ క్యాప్ అధ్యక్షుడు డాక్టర్ ధర్మతేజ తదితరులు పాల్గొని ప్రసంగించారు.



## రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో ఆల్ఫోర్స్ విద్యార్థి ఛాంపియన్ షిప్

### విద్యార్థిని అభినందించిన ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి

వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా ప్రతినిధి: మార్చి 7:ఇటీవల వేములవాడలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో మల్యాల ఆల్ఫోర్స్ స్కూల్ కి చెందిన కె. అశ్వద్దామా అండర్ 14 ఇయర్స్ కుమితే ఫైట్ విభాగం లో పాల్గొని విశేష ప్రతిభ కనబర్చి ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ తో పాటు ఓవర్ ఆల్ గ్రాండ్ ఛాంపియన్ షిప్ సాధించారని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి తెలిపారుఈ మేరకు కటా కుమితే ఫైట్ సబ్ జూనియర్ జూనియర్ క్యాడేట్, సీనియర్ బాలుర విభాగాల్లో పాల్గొన్న ఆల్ఫోర్స్ క్రీడాకారులు శ్రీజ స్నేహర్షిత రిషిక మేధశ్రీ శ్రీనిధి సహర్ష్ శ్రీచరణ్ అక్షిత్ అఖిలేష్ ప్రథమద్వితీయ తృతీయ స్థానాల్లో నిలిచి పలు పథకాలు సాధించినట్టు వివరించారుపథకాలు సాధించిన విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ కరాటే నేర్చుకోవటం ద్వారా ఆత్మ విశ్వాసం ఆత్మ స్థైర్యం పెంపొందుతుందనన్నారుప్రస్తుత పరిస్థితుల్లో అమ్మాయిలు ఆత్మరక్షణ విద్య అయిన కరాటే ను తప్పకుండ నేర్చికోవాలన్నారుఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పథకాలు సాధించిన విద్యార్థులను అభినందించారుఈ కార్యక్రమంలో ఆల్ఫోర్స్ స్కూల్ ప్రిన్సిపాల్ కరాటే మాస్టర్ ఎం శ్రీనివాస్అధ్యాపక బృందంతదితరులు పాల్గొన్నారు



## మహిళల శ్రమకు తగిన గుర్తింపు ఇవ్వాలి

### పని ప్రదేశాల్లో మహిళలకు రక్షణ కల్పించాలి

### మహిళా దినోత్సవ వేడుకలో

### సిఐటియు నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి సలీం

నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి. మహిళల శ్రమకు తగిన గుర్తింపునిస్తూ, పని ప్రదేశాలలో రక్షణ కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం అన్నారు గురువారం సుందరయ్య భవన్లో సిఐటియు నలగొండ పట్టణ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్పొరేటు సంస్థల ప్రయోజనాల కోసం మతోన్మాద విధానాలను వేగవంతం చేస్తుందని అన్నారు శ్రమను శ్రమ చేసే మహిళలను గౌరవించడం లేదు మహిళలకు మానవ హక్కుల లో భాగమే కానీ బిజెపి ప్రభుత్వం మహిళా మహిళల హక్కులను హరించి వేస్తుందని ఆరోపించారు. దేశంలో నిత్యం మహిళలపై హత్యలు అత్యాచారాలు జరుగుతున్నవి ఉంటాయి మహిళా సాధికారత గురించి గొప్పలు చెబుతున్న ప్రభుత్వం మహిళలకు 33 పర్సెంట్ రిజర్వేషన్ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని పని ప్రదేశాలలో అంతర్గత ఫిర్యాదుల కమిటీ లు వేయాలని గృహింస పరువు హత్యల వ్యతిరేక చట్టం చేయాలని డిమాండ్ చేశారు నాలుగు లేబర్ కోడ్ లను, విద్యుత్ సవరణ చట్టం రద్దు చేయాలని కోరారు ఈ సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, వివిధ సంఘాల నాయకులు కొత్తపల్లి అనసూర్య, గంధంమల్ల యాదమ్మ, పాలడుగు వెంకటేశం, పందుల లింగయ్య గంధ మల్ల సునీత నాగయ్య శ్రావణ్ ఇందిరా పార్వతమ్మ నాగరాజు తదితరులు పాల్గొన్నారు



## సాంబశివుని సన్నిధిలో గీతా హవనం

వార్త మిర్రర్: జగిత్యాల జిల్లాప్రతినిధి: మార్చి 7:జగిత్యాల జిల్లా బుగ్గారం గ్రామ పరిసరాల్లో గల శ్రీ సాంబ శివ నాగేశ్వరాలయంలో గురువారం కుంకుమ పూజల అనంతరం 18 కుండలాలతో గీతా హవన యజ్ఞం ప్రత్యేక కుండలం ద్వారా రుద్ర యాగం రుద్ర పూజలు ఘనంగా నిర్వహించారు శ్రీహరి మౌన స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో పలువురు వేద పండితులు నిస్టాతి నిస్టమైన నిబంధనలతో, హిందూ సంస్కృతిలో ప్రత్యేక పూజలు చేసి భక్తులను ఆకట్టుకున్నారుమంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ కు చెందిన దాసరి భక్త రాజేశం గురువు బ్రందం వారు గీతా పారాయణం చేసి భక్తులను ఆకట్టు కొన్నారు ఆలయ కమిటీ శివ దీక్షా స్వాములు తగు ఏర్పాట్లు చేశారు. భక్తులకు యజ్ఞ, తీర్థ ప్రసాదాలు అందజేసి అనేక మంది భక్తులు అందజేసిన విరాళాలతో అన్న దానం కూడా చేశారు. హమాలి సంఘం వారు ఉచిత సేవలతో శుచి రుచి కరమైన వంటకాలు చేసి భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మసర్తి రాజిరెడ్డి టిజెఎస్ జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి టిడిపి, బిజెపి మండల పార్టీల అధ్యక్షులు పెద్దనవేని రాగన్న, మేడవేని శ్రీధర్ ఆలయ అర్చకులు సాత్పడి రంగయ్య రామకృష్ణ స్వామి వేద పండితులు శ్రీపాద లక్ష్మి నరసింహ శాస్త్రి రామ స్వామి కంచర్ల శివ శంకరాచార్యులు కంచర్ల శ్రీనివాసా చార్యులు తిప్పర్తి అనీలా చార్యులు ఉప్పుల ప్రమోద్, శ్రీపాద వేణు నాథన్ ఇందూరి చంద్రమౌళికిష్టయ్య నారాయణ తదితరులు పాల్గొన్నారు



## గాయత్రి స్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

వలిగొండ వార్త మిర్రర్ మార్చి 7

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణంలోని గాయత్రి స్కూల్ వారు గురువారం రోజున శివ సాయి ఫంక్షన్ లో గ్రాడ్యుయేషన్ డేను ఘనంగానిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కవి డాక్టర్ పోరెడ్డి రంగయ్య హాజరై మాట్లాడుతూ చదువును అలవాటు పడ్డ కొద్దీ జ్ఞానాన్ని పెంచే వ్యసనం చదువు మాత్రమే అని అన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ తోట నరహరి, మురళీధర్ రెడ్డి, యాదిరెడ్డి,కొంతం బిక్షపతి,పాలకుర్ల వెంకటేశం,జీ రామ కవిత,రమేష్,నవీన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## గృహజ్యోతి జీరో బిల్లు రాని దరఖాస్తుదారులకు ఇబ్బందులు

### ఇబ్బందులకు గురి చేస్తున్న స్థానిక ఎంపీడీవో ఆఫీస్ అధికారులు

వలిగొండ వార్త మిర్రర్ మార్చి 7 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే ఆరు గ్యారెంటీ పథకాలలో భాగంగా గృహ జ్యోతి పథకానికి ఇదివరకే కరెంటు మీటర్ నెంబరు,ఆధార్ కార్డు గృహ జ్యోతి దరఖాస్తు ఫారమును సమర్పించిన గృహ జ్యోతి పథకం ప్రారంభించినా సమయంలో కరెంటు మీటర్ రీడింగ్ బిల్లు కోట్టే సమయంలో జీరో బిల్లు రాకపోవడంతో గృహ జ్యోతి లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని,దీనిని గమనించిన రాష్ట్ర ప్రభుత్వం గృహజ్యోతి కి సంబంధించిన దరఖాస్తు ఫారంను మళ్లీ స్థానిక ఎంపీడీవో ఆఫీసులోసమర్పించాలని చెప్పడంతో వలిగొండమండలంలోని 37 గ్రామ పంచాయతీల ప్రజలు గృహజ్యోతి పథకానికి అర్హులైనటువంటి లబ్ధిదారులు గత మూడు నాలుగు రోజులగా వలిగొండ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం చుట్టూ తిరుగుతూ,ఈ పథకం దరఖాస్తు చేసుకోవడం కోసం నానాపాట్లు పడుతున్నారు.ఈ గృహజ్యోతి పథకానికి ఆఫీసులోని సిబ్బంది వచ్చిన గృహ జ్యోతి లబ్ధిదారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని లబ్ధిదారులపై దురుసుగాప్రవర్తిస్తున్నారని వారు వాపోయారు. వలిగొండ మండలం జిల్లాలోనే 37గ్రామపంచాయతీలు ఉన్న పెద్ద మండలం గా ఉన్న విషయం జిల్లా అధికారులకు మండల అధికారులకు తెలిసిన విషయమే అయినప్పటికీ ఇంత పెద్ద మండలానికి ఒకే ఎంపీడీవో ఆఫీస్ కార్యాలయంలో జీరో బిల్లు రాని దరఖాస్తుదారులు దరఖాస్తు ఫారంలు సమర్పించాలంటే 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఊరు నుండి రావడం పోవడం చాలా ఇబ్బంది కలిగిస్తుందని ఈ జీరో బిల్లు దరఖాస్తు ఫారంలను ఒకే కార్యాలయంలో కాకుండా మండలంలోని వివిధ పెద్ద పెద్ద గ్రామపంచాయతీలలో దరఖాస్తు ఫారంను స్వీకరించి గృహజ్యోతి లబ్ధిదారులకు ఇబ్బందులకు గురికాకుండా చూడాలని స్థానిక ఎంపీడీవో అధికారిని కోరారు.



## అనారోగ్య కారణాలతో ఇబ్బంది పడుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయం అందజేత

వలిగొండ వార్త మిర్రర్ మార్చి 7 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామానికి చెందిన,ఇంజమూరి బిక్షంకు ఇటీవల అనారోగ్యం కారణము వలననడవలేని స్థితిలో ఉన్నందున.రెండు కాళ్లుపనిచేయకపోవడంతో.మానవతా హృదయంతో చలించిపోయిన.వలిగొండ జడ్పిటిసి వాకిటి పద్మా అనంతరెడ్డి 5,000వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు అదేవిధంగా కేసిరెడ్డి రాజనర్సింహారెడ్డి జ్ఞాపకార్థం నీరజ రెడ్డి వెంకటేశ్వర రెడ్డి 5,000/వేల రూపాయలు ఆర్థిక సహాయంఅందజేశారు.ఈ కార్యక్రమంలో పులిపలుపుల రాములు,వేరుపుల వెంకటేశం,రసూల్ కట్ట సత్తయ్య ఎలగందుల కృష్ణమూర్తి యాదయ్య నరసింహ పట్టేటి జగన్ తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా వేదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి కళ్యాణం

వార్త మిర్రర్ ఆమనగల్ వెల్జాల్ గ్రామంలో వేదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది వేద పండితులు గూడా యాదగిరి నరసింహ శర్మ ,ఆలయ నిర్మాణ కర్త గూడా శ్రీనివాసమూర్తి ,అర్చకులు మురళీ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కళ్యాణం సందర్భంగా బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సి ఎల్ .సంగీత శ్రీనివాస్ యాదవ్ దంపతులు స్వామివారి కళ్యాణంలో పాల్గొని స్వామి వారి ఆలయ అభివృద్ధి కి 1,00,116 (ఒక లక్ష నూట పదహారు) రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు గ్రామస్థులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీకి సంజయ్ దాస్ గౌడ్ రాజీనామా



చిట్యాల వార్తా మిర్రర్: తెలంగాణ సీనియర్ ఉద్యమకారుడు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. గత 20 సంవత్సరాలకు పైగా బీఆర్ఎస్ పార్టీలో సీనియర్ నాయకునిగా మాజీ మంత్రి గుంట కండ్ల జగదీశ్ రెడ్డి కి ముఖ్య అనుచరునిగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సన్నిహితునిగా పేరున్న సంజయ్ దాస్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీలో జరుగుతున్న పరిణామాల విషయంలో తీవ్ర అసంతృప్తికి గురై రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. 20 సంవత్సరాలుగా టిఆర్ఎస్ పార్టీలో ఉంటూ పది సంవత్సరాలు ఉద్యమ సమయంలో పది సంవత్సరాలు అధికారంలో పార్టీ ఉన్న తనకు ఎటువంటి న్యాయం జరగలేదని.. తెలంగాణ ఉద్యమ సమయంలో అనేక కేసులు నమోదయి జైలుకు పోయిన సీనియర్ ఉద్యమ నాయకుడి గా ప్రజల్లో గుర్తింపు ఉన్న.. పార్టీలో సరియైన ప్రాధాన్యత ఇవ్వలేదని విమర్శించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో వినూత్న కార్యక్రమాలు చేసి ప్రజల్లో తెలంగాణ వాదాన్ని నింపినారు.. ప్రజా సమస్యల పై అనేక పోరాటాలు చేసినారు.. విద్యార్థి సంఘం నాయకుడిగా మొదలైన రాజకీయ ప్రస్థానం సుదీర్ఘ కాలం బీ ఆర్ఎస్ పార్టీలోనే కొనసాగారు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడిగా బీఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శిగా బీఆర్ఎస్ యువజన విభాగం జిల్లా కార్యదర్శిగా, తెలంగాణ జాగృతి నకరేకల్ నియోజకవర్గ ఇన్చార్జిగా నాలుగు పర్యాయాలు పనిచేశారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తనకు నామినేటెడ్ పదవి అవకాశం కల్పించాలని ఎన్నోసార్లు విజ్ఞప్తి చేసిన తనకు అవకాశం కల్పించలేదని.. నకిరేకల్ నియోజకవర్గంలో కనీసం ఉద్యమ మకారులకు గాని, పార్టీ సీనియర్ నాయకుల గాని పార్టీ సభ్యత్వాలు ఇవ్వలేదు పార్టీ కార్యక్రమాలకు పిలవడం లేదు.. పార్టీ ఓడిపోయినాక కూడా ఇంకా నాయకుల్లో మార్పు రాలేదని. రాష్ట్ర పార్టీ ఇచ్చే కార్యక్రమాలు.. ఎక్కడ చేస్తున్నారో కూడా చెప్పే నాథుడే లేదని విమర్శించారు.



## స్వశక్తితో ఉపాధి అవకాశాలను పెంచుకోవాలి

చిట్యాల వార్తా మిర్రర్: చిట్యాల పట్టణంలో నీ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల సాధికారత బి బి బి పి పైన అవగాహన సదస్సు చిట్యాల అంగన్వాడి కేంద్రం మొదట సెంటర్లో జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్లో మహిళా దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది ఐ సి డి ఎస్ అంగన్వాడి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది అంగన్వాడి టీచర్లు మాట్లాడుతూ మహిళలు అన్నిరంగంలో ముందుండాలంటూ ముఖ్యంగా ఆరోగ్య ఆహారం విద్య తప్పనిసరిగా అవసరమని ఒక మహిళా చదువుకుంటే తన కుటుంబం తద్వారా ఊరు కూడా బాగుపడుతుందని ఆడపిల్ల మగ పిల్లలతో సమానంగా చదివించాలి బాలిసలు చేయకూడదు చేస్తే కలిగే దుష్పరిమాణాలు గురించి సమాజం అభివృద్ధిలో ఆమె పాత్ర ఆదిత్యంగా ఉండాలని ప్రతి మహిళా చదువుకొని స్వశక్తితో ఉపాధి అవకాశాలను పెంచుకుంటూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని మహిళా మానసికంగా శారీరకంగా సిద్ధంగా ఉండాలని బేటి బచావో బేటి పడావో శీర్షిక పైన ఆడపిల్లలను బ్రతకనిద్దాం చదవనిద్దాం అని మహిళలకు అవగాహన కల్పించడం జరిగినది తదంతరం వ్యాసరచన పోటీలో పరీక్షలు జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ పిల్లలతో రాయించడం జరిగినది బహుమతులు ఇవ్వడం జరిగినది ప్రతిజ్ఞ చేయించడం కూడా జరిగింది హై స్కూల్ మాధవి టీచర్ అంగన్వాడి టీచర్లు అపర్ణ దాడి అరుణ ఏ బుజ్జమ్మ డి జ్యోతి కే కృష్ణవేణి కే పుష్ప కె వరమ్మ మహిళలు గర్భవతులు బాలింతలు కిషోర్ బాలికలు పాల్గొన్నారు



## ఎస్ఆర్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

నల్లగొండ వార్త మిర్రర్: ఎస్ ఆర్ నల్లగొండ క్యాంపస్‌లో గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో అలరించారు. ఈ సందర్భంగా జోనల్ ఇన్‌చార్జి దోనాల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ అన్ని వృత్తుల కన్నా ఉపాధ్యాయ వృత్తికి బాధ్యత ఎక్కువగా ఉంటుందన్నారు. విద్యార్థులను ఉన్నతంగా తీర్చి దిద్దడంలో ఉపాధ్యాయులు కీలకంగా వ్యవహరిస్తారన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్ర పోషిస్తే వారి గొప్పదనాన్ని తెలుస్తుందన్నారు. ఈ రోజు కార్యక్రమంలో బాగంగా చైర్మన్ గా వినయ్ రెడ్డి, సి ఇ ఓ గా కార్తికేయ , కలెక్టర్ గా మీరా, డి ఈ ఓ గా విష్ణు, యమ్ ఇ ఓ గా లిఖిత, ఎమ్మెల్యే గా స్నిగ్ధ, జోనల్ గా లెనిన్, ప్రిన్సిపాల్ గా చందన, మోహనుష, , పి.ఈ. టీ లు గా ప్రసన్న, రక్షిత, లు తమ తమ విదులని నిర్వ హించారు అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అరుణ్‌కుమార్, ఏఓ సరితారెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అరుణ్‌కుమార్, ఏఓ సరితారెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భముగా ఉచిత వైద్య శిబిరం

### పయనీర్ కంపెనీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

వలిగొండ వార్త మిర్రర్ మార్చి 7యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో పయనీర్ కంపెనీ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పయనీర్ కంపెనీ టి ఎస్ ఎం. రవళి మాట్లాడుతూ మహిళల స్వేచ్ఛ స్వాతంత్రం సమానత్వం అణచివేతలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటం నుంచే అంతర్జాతీయ మహిళా దినోత్సవంపుట్టుకొచ్చిందని మహిళలు అన్ని రంగాల్లో ముందుండి అభివృద్ధి చెందాలని అన్నారు.డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా వ్యక్తిగత పరిశు భ్రతపాటించాలనిమహిళలుపురుషులతో సమానంగా ప్రతి ఒక్క రంగంలో అభివృద్ధి చెందాలని అన్నారు. మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు.పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలోఎంపీటీసీ సత్యమ్మ పంచాయతీ కార్యదర్శి నరేందర్, స్టాఫ్ నర్సుమతి,ఆశా వర్కర్లులక్ష్మి.జ్యోతి.రేష్మ.లక్ష్మీ నరసమ్మ. ఎండి ఆర్ రాఘవేంద్ర గ్రామప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## రెడీ టు సర్వ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

### ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర యువత కమిటీ అధ్యక్షుడు శివ నేత ఆధ్వర్యంలో

రంగారెడ్డి జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి. రెఢీ టు సర్వ్ ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర యువత కమిటీ అధ్యక్షులు శివ నేత ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వనస్థలిపురం పోలీస్ స్టేషన్ నందు డి సి పి ప్రవీణ్ కుమార్ పర్యవేక్షణలో ముత్తూట్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో నిర్వహించడం జరిగింది వైద్య శిబిరాన్ని ప్రారంభించిన వనస్థలిపురం సీఐ అశోక్ రెడ్డి మాట్లాడుతు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బిపి, షుగర్, కిడ్నీ, గుండె, లివర్ వ్యాధులకు సబంధించిన రక్త పరీక్షలు పూర్తి ఉచితంగా నిర్వహించి రిపోర్టులు అందజేసినందుకు రెఢీ టు సర్వ్ ఫౌండేషన్ అధ్యక్షుడు శంకర్ ని అభినందించి శాలువాతో సత్కరించి, వనస్తలిపురం పోలీస్ స్టేషన్ తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో సామాజికవేత్త గద్దె విజయనేత , ఎస్బిఐ రిటైర్డ్ జనరల్ మేనేజర్ నాగ మోహన్ , ఎస్సైలు ,ఏఎస్ఐలు , కానిస్టేబుల్ లు, మరియు పోలీస్ సిబ్బంది మరియు ఆర్ ఎస్ ఎఫ్ టీమ్ సభ్యులు వెంకటేష్, సాయి, సుధీర్ మొదలగు వారు పాల్గొనడం జరిగింది.



## ముత్తారం త్రి కుటేశ్వర ఆలయానికి మంత్రి పొన్నం రాక

### గతంలో మాజీ ఎంపీగా ఆలయానికి వచ్చిన మంత్రి

భీమదేవరపల్లి: వార్త మిర్రర్ ప్రతినిధి 7 మార్చ్ భీమదేవరపల్లి: గుడి అభివృద్ధికి పొన్నం సహకరించాలి గ్రామస్తుల ఆకాంక్ష కాకతీయుల కాలంనాటి ప్రసిద్ధ కట్టడం ముత్తారం తెలుగుటేశ్వర ఆలయంలో నిర్వహించే మహాశివరాత్రి జాతర వేడుకలకు బీసీ వెల్ఫేర్ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరుకానున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు ఈ సందర్భంగా గతంలో శిథిలావస్థలో ఉన్న సమయంలో మాజీ ఎంపీగా ఉన్న పొన్నం ప్రభాకర్ మొదటిసారిగా ఆలయ దర్శనానికి వచ్చారు తాము అధికారంలోకి వస్తే ఆలయ అభివృద్ధిలో భాగస్వామిని అవుతానని మాట ఇచ్చారు ప్రస్తుతం మంత్రిగా ముత్తారం త్రిపుటేశ్వర ఆలయానికి రావడం పట్ల భక్తులు ఆలయ నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేశారు ఆలయ అభివృద్ధికి మంత్రిగా సహకార అందించి ఆలయ అభివృద్ధిలో భాగస్వామి కావాలని గ్రామస్తులు ఆకాంక్షిస్తున్నారు



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

గట్టుప్పల్, మార్చి 7 (వార్త మిర్రర్ ): నల్లగొండ జిల్లాగట్టుపల్ మండల శేరిగూడం గ్రామానికి చెందిన పంకర్ల సావిత్రమ్మ కు మునుగోడు నియోజకవర్గం అభివృధి ప్రధాత ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారం తో సీఎం రీలీఫ్ ఫండ్ చెక్ 200000/- ను గ్రామశాఖ అధ్యక్షుడు గోడట్టి సురేష్ యాదవ్ , మండల నాయకులు నామం జగన్నాధం లు బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో యాదగిరి రెడ్డి , గోడట్టి శ్రీనివాస్ యాదవ్ , యూత్ కాంగ్రెస్ నాయకుడు బోడ్డు జగన్ యాదవ్ , కాంగ్రెస్స్ పార్టీ సీనియర్ నాయకులూ , నరేయ్య , వెంకటయ్య మద్ది మల్లేష్ , లింగయ్య , గొడ్డతి మల్లేష్ , యాదయ్య,సతయ్య , పరమేష్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు అని రంగాలల్లో రాణించాలి

### ఎమ్మార్వో హేమమాలిని

నడిగూడెం,మార్చి,7(వార్త మిర్రర్

మండల కేంద్రం లోని స్థానిక సమాఖ్య కార్యాలయంలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో హెచ్.హేమమాలిని ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మహిళలు అని రంగాల్లో రాణించాలని,ప్రతి ఒక్క మహిళ స్వయం శక్తితో ఎదగాలని,ఆర్థిక స్వతంత్రం కలిగి ఉండాలని,మహిళలు లేనిదే మానవాళికి మనుగడ లేదని, ప్రేమను పంచడంలో సహనానికి మరో రూపం అని,ఇంట బయట అన్నింటా తామై ప్రపంచాన్ని ఏలుతున్న శ్రీ మూర్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం బి.రామలక్ష్మి,మండల సమాఖ్య అధ్యక్షురాలు సిహెచ్.రాజ్యం కార్యదర్శి ఎం.సరోజనమ్మ,సీసీలు జ్యోతి,సాంబయ్య వివోఏలు పాల్గొన్నారు..




## రెడ్ క్రాస్ సొసైటీ కి ఫ్రీజర్ ను విరాళం

### ఔదార్యం చాటిన దేవాపూర్ ఓరియంట్ సిమెంట్స్ కంపెనీ

మందమర్రి మార్చి 7: వార్త మిర్రర్ ప్రతినిధి జిల్లాలోని దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ లిమిటెడ్ కంపెనీ సిఎస్సార్ నిధుల నుండి 8 లక్షల విలువ గల మైనస్ 80 డిగ్రీల సెల్సియస్ ప్లాస్మా స్టోరేజ్ డీప్ ఫ్రీజర్ ను జిల్లా రెడ్ క్రాస్ సొసైటీకి విరాళంగా అందించిం ఔదార్యం చాటుకుంది. గురువారం దేవాపూర్ లో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి కి కంపెనీ యూనిట్ హెడ్ మహేంద్ర ప్రతాప్ జోషి ఫ్రీజర్ ను అందజేశారు.ఈ సందర్భంగా ప్రతాప్ జోషి మాట్లాడుతూ,కంపెనీ ప్రెసిడెంట్ సత్య బ్రత శర్మ ఆధ్వర్యంలో సిఎస్ఆర్ నిధుల నుండి జిల్లా ప్రజల కొరకు, ప్రభుత్వ ఆసుపత్రిలోని నిరుపేదల వైద్యం కొరకు,అదేవిధంగా తలసేమియా వ్యాధిగ్రస్తుల సహాయార్థం, జిల్లా కలెక్టర్ బదవత్ సంతోష్, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ల సూచన మేరకు ప్రజల సంక్షేమ కొరకు అందజేయడం జరిగిందని తెలిపారు. దీనిని జిల్లాలోని వ్యాధిగ్రస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ ప్లాస్మా డీప్ ఫ్రిజర్ అందజేయడం మూలంగా జిల్లా ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది తెలిపారు. ఈ సందర్భంగా ఓరియంట్ సిమెంట్ కంపెనీ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా ఇందుకు సహకరించిన జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిమెంట్ కంపెనీ హెచ్ఆర్ జీఎం ఆనంద్ కులకర్ణి, మెటీరియల్ జీఎం బాలమురళి, లైజాన్ అధికారి తిరుపతి, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు చందూరి మహేందర్,కాసర్ల శ్రీనివాస్, సురభి శరత్ కుమార్, బెల్లంపల్లి సబ్ డివిజన్ సభ్యుడు సూరం లక్ష్మీనారాయణ,తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్ కుమార్ లు పాల్గొన్నారు.

## వెయ్యి రూపాయల కనీస పెన్షన్ కీ కేంద్రం ఆమోదం

మందమర్రి మార్చి,7: వార్త మిర్రర్ ప్రతినిధి ఇటీవల న్యూఢిల్లీలో నిర్వహించిన సీఎంపిఎఫ్ ట్రస్ట్ బోర్డ్ సభ్యుల 180వ సమావేశంలో బిఎంఎస్ బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్ కొత్త కాపు లక్ష్మారెడ్డి,సిఎంపిఎఫ్ ట్రస్టీ బోర్డ్ సభ్యులు ఆశిష్ మూర్తి ప్రతిపాదించిన బొగ్గు గని కార్మికులకు వెయ్యి రూపాయల కనీస పెన్షన్ కు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం(బిఎంఎస్) రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య గురువారం ప్రకటనలో తెలిపారు.కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్(సిఎంపిఎఫ్ఓ) రిటైర్డ్ బొగ్గు కార్మికుల పెన్షన్ వెయ్యి రూపాయలకి పెంచాలన్న ట్రస్టీ బోర్డు ప్రతిపాదనకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని దీంతో 1.2 లక్షల మంది రిటైర్డ్ బొగ్గు కార్మికులకు ప్రయోజనం చేకూరనుందని బొగ్గు గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి మీడియా ద్వారా వెల్లడించారని తెలిపారు.బొగ్గు రంగంలోని పింఛన్ దారుల అంచనాలను నెరవేర్చి,కేంద్ర ప్రభుత్వం కనీస పెన్షన్ నెలకు వెయ్యికి పెంచేందుకు కేంద్రం ఆమోదం తెలిపిందని బొగ్గు శాఖ మంత్రి తన ప్రకటనలో తెలిపారన్నారు.1998-కోల్ మైన్ పెన్షన్ స్కీం కింద దాదాపు 1.2 లక్షల మంది పెన్షనర్లకు నెలకు వెయ్యి రూపాయల పెన్షన్ పొందుతారని, తక్కువ పెన్షన్ పొందుతున్న పెన్షనర్లు ప్రస్తుతం కనీస పెన్షన్ వెయ్యి రూపాయలు పొందుతారని వివరించారు. సామాజిక బాధ్యతను బలోపేతం చేయడంలో ఇది ముఖ్యమైన మైలురాయిగా ఆయన అభివర్ణించారు.



## వేసవిలో తాగునీటికి ఇబ్బంది రాకుండా ఏర్పాటు చేస్తాం లిమున్సిపల్ చైర్మన్ భార్గవ్

మిర్యాలగూడ, మార్చి 7:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో వేసవి కాలంలో తాగు నీటికీ ఇబ్బంది రాకుండ వాటర్ టాంకర్ ట్రాక్టర్లు పెట్టి సరఫరా చేసి నీటి కొరత తీర్చాలని గురువారం స్థానిక మునిసిపల్ సమావేశం హాలులో చైర్మన్ తిరునగరు భార్గవ్ అధ్యక్షతన జరిగిన అత్యవసర సమావేశంలో తీర్మానం చేశారు. సమావేశంలో కౌన్సిలర్స్, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగలక్ష్మీ భార్గవ్, ముదిరెడ్డి నర్సిరెడ్డి, డి.శేఖర్రెడ్డి, జావేద్, ఉదయ్ భాస్కర్, దుర్గా, జయలక్ష్మీ, సాదేఖా బేగం పోల్గన్నారు



## అడవి జంతువును చంపిన వ్యక్తిపై కేసు నమోదు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 7 రాయికల్ అటవీ శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం రాయికల్ మండలం లోని రాజనగర్ గ్రామానికి చెందిన సభావత్ రాజన్న వ/ మోతీలాల్ అను వ్యక్తి తన వ్యవసాయ క్షేత్రం చుట్టూ కరెంటు తీగను అమర్చి, అట్టి విద్యుత్తు తీగ వలన ఒక అడవి జంతువు సాంబారు/మేక ను చంపడం జరిగింది. సమాచారం అందుకున్న అటవీ శాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని అడవి జంతువు మాంసం గొడ్డలి, కత్తులు కరెంటు తీగలను స్వాధీనం చేసుకున్నారు. తదుపరి నేరం చేసిన సభావత్ రాజన్న వ/ మోతీలాల్ తప్పించుకొని కనబడకుండా పోయాడు. మరల తేదీ 06-03-24 రోజున అతడిని పట్టుకొని వన్య ప్రాణి సంరక్షణ చట్టం-1972 క్రింద కేసు నమోదు చేసి అటవీశాఖ ఆధీనంలో ఉంచుకొని నేడు ముద్దాయిని జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించడం జరిగిందని రాయికల్ అటవీ శాఖ క్షేత్రాధికారి టీ భూమేష్ తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో రాయికల్ ఆటవి శాఖ ఉప అటవీ క్షేత్రాధికారి ఈ.చంద్రమౌళి, బీట్ అధికారి ఎం రమణారెడ్డి పాల్గొన్నారు.



## స్త్రీలు విద్యావంతులైతే సమాజం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుంది

మిర్యాలగూడ, మార్చ్:-7 (వార్త మిర్రర్)

స్త్రీలు విద్యావంతులు అయితే సమాజం అన్ని రంగాలలో అభివృద్ధి చెందడం తో పాటు తన పిల్లలకు మంచి భవిష్యత్తును అందించగలుగుతుందని సామాజికవేత్త డాక్టర్ రాజు అన్నారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక మిర్యాలగూడలోని హాసిత మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం మహిళా దినోత్సవం సావిత్రిబాయి పూలే వర్ధంతి పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. సమూహ రైటర్స్ పురం నాయకులు కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ సమాజం అభివృద్ధి చెందుతూ ఉన్నప్పటికీ స్త్రీలు ఇంకా అనేక అసమానతులను ఎదుర్కొంటున్నారని వీటన్నిటిని సమూలంగా నివారించాలి అంటే స్త్రీలు ఉన్నత విద్య చదవాలని, స్త్రీలు విద్యావంతులైతే మూఢనమ్మకాలు తొలగిపోతాయని,స్త్రీలు ఆర్థిక రాజకీయాలలో భాగస్వామ్యం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మెండు వెంకటరెడ్డి,జన విజ్ఞాన వేదిక జె.కొండల్ రెడ్డి, కందుకూరి సుదర్శన్, కళాశాల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.



## వంగత మహానేత మాజీమంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పించిన జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 07 :

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి టౌన్ లో దివంగత నేత మాజీ మంత్రివర్యులు ఎలిమినేటి మాధవ రెడ్డి 24వ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పించిన జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, మాజీ మంత్రివర్యులు ఎలిమినేటి ఉమా మాధవ రెడ్డి , మార్కెట్ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి మాజీ పిఎసిఎస్ ఎడ్ల సత్తిరెడ్డి , సీనియర్ నాయకులు చెరుకు శివయ్య గౌడ్ , బీబీనగర్ పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు ఏ వి కిరణ్ , కౌన్సిలర్లు శంకర్ , జంగయ్య , పెంట నరసింహ , తాడూరి బిక్షపతి , లక్ష్మీనారాయణ గౌడ్ , ఇక్బాల్ చౌదరి , దోప్ప వెంకటేష్ ,యాట కుమార్, బచ్చు వెంకట్ , మోహిన్ , సుధాకర్ నాయక్, గోపి నాయక్, మహేష్, మరియు తదితర బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.





## సింగరేణి ఆద్వర్యంలో ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు

మందమర్రి మార్చి 7: వార్త మిర్రర్ ప్రతినిధి సింగరేణి ఆధ్వర్యంలో పట్టణంలోని సిఇఆర్ క్లబ్ లో గురువారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి ఏరియా జిఎం ఏ మనోహర్,సింగరేణి సేవా సమితి ఏరియా అధ్యక్షురాలు ఏ సవిత మనోహర్, రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రి అడిషనల్ సిఎంఓ డాక్టర్ ఉష లు ముఖ్య అతిథులుగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి,కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కేక్ కట్ చేసి,మిఠాయిలు పంపిణీ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మహిళలను సత్కరించి,అనంతరం మహిళ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పలు పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు.ఎక్కడైతే స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు పూజలు అందుకుంటారని ఎక్కడ స్త్రీలు అగౌరవపరచబడతారో అక్కడ ఎంతటి గొప్ప సత్కార్యాలైన ఫలించవన్నారు. నేటి సమాజంలో మహిళల పట్ల జరుగుతున్న వివక్షను ఎదుర్కోవాలంటే మహిళలు తమ తమ రంగాల్లో రాణించేందుకు కృషి చేయాలని సూచించారు. సింగరేణి సంస్థ సింగరేణి ఉద్యోగుల భార్యా పిల్లలకై కాకుండా చుట్టుపక్కల గ్రామాల మహిళలకు టైలరింగ్, బ్యూటిషన్, మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్, కంప్యూటర్ వంటి వృత్తి శిక్షణా తరగతులను నిర్వహించడం జరుగుతుందని, శిక్షణ పొందిన చాలా మంది మహిళలు సొంత యూనిట్లను ఏర్పాటు చేసుకొని,ఉపాధి పొందుతున్నారన్నారు.మహిళలను ప్రోత్సహించడంలో సింగరేణి సంస్థ ఎప్పుడు ముందుంటుందన్నారు.ఈకార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా ఐ అండ్ సిపిడి మాజీ డివై ఇంజనీర్ వై శారద హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలు నిర్వహించిన సాంస్కృత ప్రదర్శనలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ,సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు ఎస్ రమేష్,ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్,డివైపిఎం ఎండి అసిఫ్,జిఎం కార్యాలయ మహిళ సిబ్బంది,లేడీస్ క్లబ్,సేవా సమితి సభ్యులు,మహిళలు పాల్గొన్నారు.



## యువనాయకుడు చామల కిరణ్ కుమార్ రెడ్డికి భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ టికెట్ కేటాయించాలి "మొలుగూరి రాజు గౌడ్"

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 07 : త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా యువకుడు,విద్యావంతుడు, సౌమ్యుడు, భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గానికి సుపరిచితుడు టిపిసిసి ఉపాధ్యక్షుడు మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ సోషల్ మీడియా బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించి ప్రభుత్వ ఏర్పాటులో క్రియాశీలక పాత్ర పోషించి,అలాగే మా భువనగిరి పార్లమెంట్ సెగ్మెంట్ లోని ఏడు నియోజకవర్గాలలో ఆరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలవడంలో ప్రధాన భూమిక పోషించిన చామల కిరణ్ కుమార్ రెడ్డికి టికెట్ కేటాయిస్తే ఉమ్మడి నల్లగొండ జిల్లా టైగర్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆశీస్సులతో బారి మెజారిటీతో గెలుస్తామని ఆశిస్తున్నామని ఆలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి మొలుగూరి రాజు గౌడ్ పత్రికల వారితో మాట్లాడుతూ అన్నారు.



## వృద్ధశ్రమం కాదు ఇది వృద్ధదేవలయం ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 07 :

వృద్ధశ్రమం కాదు ఇది వృద్ధదేవలయమని ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు.జనగామ పట్టణ సమీపంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ వారు నిర్మంచిన మహిళ వృద్ధాశ్రమం భవనం ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిధి గా పాల్గొని మాట్లాడారు. ముందుగా తెలంగాణ రాష్ట్ర స్త్రి శిశు శాఖ మంత్రి సితక్క ,మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డితో కలసి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రిబ్బన్ కట్ చేసి వృద్ధాశ్రమం ప్రారంభించారు.ఈ ఆశ్రమంలో బ్లాక్ ఏ ను బీర్ల ఐలయ్య ప్రారంభించారు. అనంతరం స్వర్గీయ కోమటిరెడ్డి సుశీలమ్మ విగ్రహన్నీ ఆవిష్కరించారు.



## నవ గ్రహాల విగ్రహాలకు పైకప్పుగా స్లాబ్ పోయించిన తాజా మాజీ సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి

ఆత్మకూర్(ఎం)వార్త మిర్రర్ మార్చి 07 యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామంలో గుడి బండ పై ఉన్న వేణుగోపాల్ స్వామి దేవాలయం దగ్గర నవ గ్రహాల విగ్రహాలకు పైకప్పుగా స్లాబ్ పోయించిన తాజా మాజీ సర్పంచ్ నాయిని నర్సింహా రెడ్డి. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ భక్తులు నవ గ్రహాల పూజలు చేయాలంటే వేరె గ్రామాలకు పోవాల్సింది వస్తుంది కావున భక్తులకు ఇబ్బంది కలుగకుండా గ్రామంలో గుడి బండ ఆవరణంలో నవ గ్రహాల విగ్రహాలు ఏర్పాటు చేయడం జరిగింది. కావున భక్తులు ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ వార్డు మెంబర్లు లోడి వెంకన్న శ్రీహరి కొమ్ము రాజు అండాలు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సామ నల్లారెడ్డి ఎనుగు మనోరంజాన్ రెడ్డి కారోబార్ స్వామి నాగయ్య సిపిఐఎం నాయకులు లింగారెడ్డి నర్సయ్య రాంరెడ్డి కిష్టయ్య యాదిరెడ్డి రవి చంద్రశేఖర్ వెంకటేష్ శేఖర్ డీలర్ వెంకన్న యాదయ్య పాపయ్య తదితరులు పాల్గొన్నారు.



## మొరిపిరాల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 07 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మొరిపిరాల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం రోజు స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేగా మర్రిపెల్లి దుర్గాప్రసాద్, కలెక్టర్ గా కుమ్మరి కుంట్ల భవ్య శ్రీ, డి ఈ ఓ గా నల్ల గౌతమి, ఎంపీపీగా బండారి భవ్య శ్రీ, హెడ్మాస్టర్ గా బండారి సిద్ధార్థ, జెడ్పిటిసిగా ముప్పిడి సందీప్, సర్పంచ్ గా జామ చరన్, ఎంఈఓ గా జామ నిహారిక, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ గా పల్సం అనిల్ కుమార్, ఉపాధ్యాయులుగా మందుల కృష్ణవేణి, బద్దం శ్యామసుందర్ రెడ్డి, పల్సం మనోహర్, దేవెళ్ళ లాస్య, పల్సం శ్రావ్య, జోష్మ లాస్య, పుట్టల వెన్నెల, పంజాల అరవింద్, ముప్పిడి వెన్నెల, పెండ్లి జ్యోష్మ, పంజాల మణి, జామ అరుణ్, ముప్పిడి ఉమేష్ లు వ్యవహరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము బాగా చదివి భవిష్యత్తులో ఇలాంటి మంచి ఉన్నత స్థాయికి వెళ్తామని, ఆ దిశగా మేము పాటుపడతామని అన్నారు. స్వపరిపాలన దినోత్సవం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నటువంటి విద్యార్థిని విద్యార్థులందరికీ సామ పద్మా రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బద్దం కల్పన- వెంకటరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాస పద్మా రెడ్డి , ఉపాధ్యాయులు ముత్యం అశోక్, వేనేపల్లి సుజాత, జూకంటి కరుణాకర్, ఎర్రబెల్లి నాగమల్లు, సూరారం సత్యం, మాజీ వార్డు సభ్యులు పుట్టల సుగుణ-స్వామి, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గొంతు తెగి అనుమానాస్పదంగా పడి ఉన్న వ్యక్తి



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 07 : యాదాద్రి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం రాయిపల్లి గ్రామంలో ఓ వ్యక్తి గొంతు తెగి అనుమానాస్పద స్థితిలో పడి ఉన్నాడు. రాయిపల్లి గ్రామంలోని బిక్కేరు వాగు వద్ద బుధవారం రాత్రి సుమారు 45 ఏళ్ల వయస్సు ఉన్న వ్యక్తి గొంతు తెగి రక్తపు మడుగులో అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. అతన్ని గమనించిన గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఎస్ఐ నాగరాజు సిబ్బంది తో సంఘటనా స్థలానికి వెళ్లి అపస్మారక స్థితిలో ఉన్న అతన్ని పోలీసు పెట్రోలింగ్ వాహనంలో చికిత్స కోసం భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. అతనిపై ఎవరైనా హత్యా ప్రయత్నం చేశారా లేక గొంతు కోసుకుని ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడా అన్నది తెలియడం లేదు. అతను భువనగిరి రాంనగర్ కు చెందిన సుధాకర్ అని ప్రాథమికంగా తెలిసిందని, రాత్రివేళ కావడంతో ఆ ప్రాంతంలో ఎలాంటి వివరాలు దొరకడం లేదని, పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని ఎస్ఐ నాగరాజు తెలిపారు.





## మున్సిపాలిటీ అభివృద్ధి లక్ష్యం ఎమ్మెల్యే వేముల

చిట్యాల వార్తా మిర్రర్:చిట్యాల మున్సిపాలిటీ 04వ వార్డు పరిధిలోని సిరి వెంచర్ నుండి ఎన్ వాచ్-65 వరకు 25. 00 లక్షల వ్యయంతో నిర్మించనున్న స్ట్రోం వాటర్ డ్రెన్ నిర్మాణం పనులకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గురువారం నాడు శంకుస్థాపన చేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ చిట్యాల మున్సిపాలిటి ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా అని అన్నారు.పట్టణాల రూపురేఖలను మార్చి ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పులను తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రజా సంక్షేమం విషయంలో ప్రభుత్వం రాజీపడే ప్రసక్తి లేదన్నారు. నకిరేకల్ నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తున్నామని అన్నారు. చిట్యాల మున్సిపాలిటి ని ఆదర్శ మున్సిపాలిటి జాబితాలో చేర్చేందుకు ప్రజల సహకారం అవసరమని పట్టణంలో పారిశుధ్య నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని చెప్పారుఈ కార్యక్రమంలో మున్సిపాలిటి చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, ఎద్దుల పూరి కృష్ణ మున్సిపల్ కమిషనర్ వీరేందర్ ఎంపీడీవో జయలక్ష్మి కౌన్సిలర్లు, మండల నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు..



## కొండ విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందాం: బిజెపి సీనియర్ నాయకుడు రవీందర్ రెడ్డి

శంకర్‌పల్లి: మార్చి 07: (వార్త మిర్రర్ న్యూస్): చేవెళ్ల గడ్డపై బిజెపి బలపరిచిన అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని శంకర్‌పల్లి మండల మహాలింగాపురం గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు గండు రవీందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా గురువారం రవీందర్ రెడ్డి చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అవసరం ప్రజలకు ఎంతో ఉందని, తన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంతో మంది పేదలకు చెక్కుల పంపిణీ, ఎగ్జామ్ ప్యాడ్స్ వంటి సేవలు ఎన్నో చేస్తున్నారని అన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని, చేవెళ్ల ఎంపీ స్థానాన్ని బీజేపీ కైవసం చేసుకోవడం, కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు ఖాయమని, రవీందర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## చేవెళ్ల: ఆలయానికి వచ్చే భక్తులు కనీస జాగ్రత్తలు పాటించాలి: సీఐ లక్ష్మారెడ్డి



శంకర్‌పల్లి: మార్చి 07: (వార్త మిర్రర్ న్యూస్): మహాశివరాత్రి సందర్భంగా చేవెళ్లలోని శ్రీ బాలాజీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి వచ్చే భక్తులు కనీస జాగ్రత్తలు పాటించాలని సీఐ లక్ష్మారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సీఐ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్యూ లైన్ పాటించి స్వామివారిని దర్శించుకోవాలని తెలిపారు. పార్కింగ్ కొరకు ఏర్పాటు చేసిన ప్రదేశంలోనే వాహనాలను పార్క్ చేయాలని సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది ఉన్న అందుబాటులో ఉన్న పోలీసులను సంప్రదించాలని కోరారు. దొంగలు ఉంటారు జాగ్రత్తగా ఉండాలని భక్తులకు సీఐ తెలియజేశారు



## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలు

మందమర్రి మార్చి 7: వార్త మిర్రర్ ప్రతినిధిమంచిర్యాల పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల లక్ష్మీనగర్ బ్రాంచిలో మహిళా దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల యాజమాన్యం మహిళా తల్లిదండ్రులందరినీ పాఠశాలకు ఆహ్వానించి వారికి ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రిన్సిపాల్ అయూబ్, హిందీ టీచర్ సునీత మాట్లాడుతూ మహిళల ప్రాధాన్యతను వివరించారు . ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అయూబ్, డీన్ రమేష్, ప్రాథమిక పాఠశాల ఇంచార్జి ఆసియా, ప్రీ ప్రైమరీ ఇంచార్జి కృష్ణవేణి ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## గ్రామ ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలి: వికారాబాద్ జడ్పీ చైర్మన్ సునీత మహేందర్ రెడ్డి

శంకర్‌పల్లి: మార్చి 07: (వార్త మిర్రర్ న్యూస్): గ్రామ ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని వికారాబాద్ జడ్పీ చైర్మన్ సునీత మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం శంకర్‌పల్లి మండల అంతప్పగూడ గ్రామ రంగనాయక స్వామి ఆలయంలో జడ్పీ చైర్మన్ సునీత రెడ్డి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ మహిళా వైస్ ప్రెసిడెంట్ జ్యోతి భీమ్ భరత్ తో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. వారు మాట్లాడుతూ ఎంత చదివినా, దేశ విదేశాలకు వెళ్లినా మన ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలను కొనసాగించడానికి కృషి చేయాలన్నారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఎజాస్, మండల, మున్సిపల్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆలేరులో షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఆలేరు వార్త మిర్రర్ మార్చి 07:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో మార్కెట్ కమిటీ ఆవరణలో షాపింగ్ కాంప్లెక్స్ ను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు షాధి ముబారక్ చెక్కలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది రైతు ప్రభుత్వమని రైతు బందు, రైతు రణ మాఫీ గిట్టుబాటు ధర రైతు క్షేమమే లక్ష్యంగా సిఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 7రాయికల్ పట్టణ తహసిల్దార్ కార్యాలయంలో రాయికల్ పట్టణ, మండలానికి చెందిన 125 మంది లబ్ధిదారులకు మంజూరైన 1 కోటి 25 లక్షల రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మి చెక్కులను జగిత్యాల శాసన సభ్యులు డా.సంజయ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఫోటోను ప్రోటోకాల్ ప్రకారం స్టేజీ పై ఉండే ఫ్లెక్సీలో పెట్టక పోవడంతో తీవ్ర నిరసన తెలిపిన ఉద్యమ కారులు, మండల బిఆర్ఎస్ నాయకులు తిరుపతి గౌడ్.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత కెసీఆర్ గారి కృషి తో డి52 కెనాల్ కి తూము పెట్టి రాయికల్ లో తాగు సాగు నీటిని ఇబ్బంది లేకుండా చేసి,చెక్ డ్యాం నిర్మాణం చేపట్టి భూగర్భ జలాలు పెరిగాయి అని అన్నారు..నేడు వేసవిలో నీటి కొరత ఏర్పడే ప్రమాదం ఉందని, అధికారులు నీటి కొరత రాకుండా చూడాలి అన్నారు.గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హయాంలో 24 గంటల నాణ్యమైన ఉచిత కరెంట్ ఇవ్వడం జరిగింది అధికారులు ప్రోటోకాల్ ను పాటించాలి అది వారి భాధ్యత అని ప్రోటోకాల్ విస్మరిస్తే సహించేది లేదు అని అన్నారు.అసరా,బీడీ, వొంటరి మహిళ పెన్షన్ ఇచ్చిన ఘనత కెసిఆర్ దిరైతు బందు,భీమా తో రైతు పక్ష పాతిగా కెసిఆర్..కళ్యాణ లక్ష్మి చెక్కులు నిరుపేద కుటుంబానికి వరం అని అన్నారు. సీఎం సహాయ నిది పేదలకు ఉపయోగంగా మారింది..నేడు రాయికల్ ఆసుపత్రి లో 12 మంది వైద్యులు వైద్య సేవలు అందిస్తున్నారు.పట్టణ,పల్లె ప్రగతి కార్యక్రమాల తో రూపురేఖలు మారాయి ప్రతి నిత్యం అందరికీ అందుబాటు లో ఉంటామని అన్నారు..అంతకుముందు ఎమ్మెల్యే ఫోటో ఫ్లెక్సీ లో లేకపోవడం పై ప్రజా ప్రతినిదులు, నాయకులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం



చేశారు..ఈ కార్యక్రమం లో మున్సిపల్ ఛైర్మెన్ మోర హనుమండ్లు,ఎంపీపీ లావుడ్యా సంధ్యారాణి సురేందర్ నాయక్, జెడ్పిటిసి అశ్విని జాదవ్,వైస్ ఛైర్మెన్ గండ్ర రమాదేవి, తహసీల్దార్ ఖయ్యూం,ఎంపీటీసీ ఫోరం జిల్లా అధ్యక్షులు నాగరాజు, కౌన్సిలర్ శ్రీదర్ రెడ్డి, వైస్ ఎంపీపీ మహేశ్వర రావు, పట్టణ అధ్యక్షుడు ఇంతియాజ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తలారి రాజేష్, రాయికల్ పట్టణ, మండల నాయకులు,మహిళలు,అధికారులు, పాల్గొన్నారు.

## ఇండ్లు లేని పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలి

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు డిమాండ్

నడిగూడెం,మార్చి,7(వార్త మిర్రర్) మండలంలోని ఇండ్లు లేని పేదలందరికీ 150 గజాల ఇంటి స్థల%శీ% ఒక్కొక్క కుటుంబానికి ఇచ్చి ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇస్తానన్న 5 లక్షల రూపాయలు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం మండల పరిధిలోని రామాపురం గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో గత పది పదిహేను సంవత్సరాల నుండి ఏ ఒక్క పేద కుటుంబానికి గత ప్రభుత్వాలు ఇంటి స్థలాలు ఇవ్వలేదని అనేకమంది పేదలు ఇల్లు ఇళ్ల స్థలాలు లేక అద్దె ఇండ్లలో ఉండి అద్దెలు చెల్లించలేక అనేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉన్నదని అన్నారు.మరోపక్క ఒకే ఇంట్లో రెండు మూడు కుటుంబాలు కాపురాలు చేయడం వల్ల అనేక సమస్యలుఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం జిల్లాలో ఉన్న ప్రభుత్వ భూములు అన్నింటిని ఇల్లు లేనిపేదలందరికీ ఇంటి స్థలాలుగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.నడిగూడెం మండల%శీ%లో ప్రభుత్వ భూములు ఉన్నాయని వాటన్నింటి పేదలకు ఇండ్ల స్థలాలుగా పంపిణీ చేయాలని అన్నారు.పేదలు,వ్యవసాయ కూలీలు నివసిస్తున్న నివాస ప్రాంతాలలో మౌలిక సమస్యలైనా డ్రైనేజీ,మంచినీరు,విద్యుత్తు,సి.సి రోడ్లు లాంటి



సమస్యలన్నింటినీ ప్రత్యేకమైన నిధులు కేటాయించి అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వానికి సూచించారు.రానున్న కాలంలో ఇళ్ల స్థలాల కోసం,ఉపాధి హామీ చట్ట పరిరక్షణ కోసం సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలోతెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు ఏనుగుల వీరాంజనేయులు,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పులుసు సత్యం సోమపంగా జానయ్య, ఆరే రామకృష్ణారెడ్డి, వీరయ్య,పవన్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వల్లిపల్లి శివయ్య

మంగపేట,మార్చి 7,వార్త మిర్రర్ ఈరోజు మంగపేట మండల రాజుపేట గ్రామంలోని మసీద్ వద్ద రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి %ఽ% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరీ అనసూయ సీతక్క చొరవతో మంజూరైన 7.50 లక్షల రూపాయల సిసి రోడ్డును కొబ్బరికాయ కొట్టి రోడ్డును ప్రారంభించిన జిల్లా ఉపాధ్యక్షులు వల్లిపల్లి శివయ్య ఈ కార్యక్రమం లో.... జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, బ్లాక్ కార్యదర్శి తుమ్మూరి రాంరెడ్డి,సింగల్ విండో డైరెక్టర్లు గంట సునీత రామారావు, కోడం బాలకృష్ణ,యస్సి సెల్ మండల అధ్యక్షులు పళ్ళికొండ యాదగిరి, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు, మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ గంగెర్ల రాజారత్నం,గ్రామ అధ్యక్షులు పొట్రూ సమ్మయ్య, మండల సీనియర్ నాయకులు...తుమ్మల ముఖర్జీ, కోడం రాము, జిక్రియ ,దావుద్,బోనుగు హనుమంత రావ్, భాధ విరారెడ్డి,ఎండీ ఫయాజ్, శబా,గంగెర్ల నాగరాజు, కర్రీ వెంకటేష్, జంగం ధావిద్, గుగ్గిళ్ల సునంద,కర్రీ పుల్లయ్య,జంగం ఆదిత్య, కర్రీ నరేష్, జూపూడి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థుల ప్రతిభను వెలికి తీసే క్విజ్ పోటీలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 7... తార్నాక నారాయణ ఈ టెక్నో పాఠశాలలో స్పెల్ బీ క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ క్విజ్ లో 2000 మంది విద్యార్థులు పాల్గొనగా అందులో 24 మందివిద్యార్థులు ఫైనల్ కి చేరుకున్నారు. విద్యార్థులు వారి యొక్క ప్రతిభను, మేధాశక్తిని ప్రదర్శించి అందరిని ఆశ్చర్యపరిచేలా చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జీఎం గోపాల్ రెడ్డి, ఎ.జి.యం, బాలపరమేశ్వర్ హాజరయ్యారు.మాట్లాడుతూ విద్యార్థులు పదాలలోని ఉచ్చారణ పద్ధతి, పదాలలో ఎలాంటి అక్షర దోషాలు లేకుండా రెప్పపాటు సమయంలో ఎంతోఉన్నతంగా ఆలోచిస్తూ ఒకరిని మించి ఒకరు వారి యొక్క ప్రతిభను చాటుతున్నారు అని వారిని ప్రశంసించారు. విద్యార్థులలో సజనాత్మక వెలికి తీసేందుకు దోహదపడే క్విజ్ విజ్, సైన్స్ క్విజ్, స్పెల్ బి మన్ వంటి విభాగాలు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమం లో హైస్కూల్ హెడ్. శివరంజని, తెలంగాణ హెడ్ పదవ తరగతి ఇంచార్జ్ముంతాజ్, ఈ- చాంప్స్ అర్ అండ్ డీ హెడ్ మహేశ్వరి, హైస్కూల్ కో- ఆర్డినేటర్ ఆజాద్, ఈ చాంప్స్ కో-ఆర్డినేటర్ లక్ష్మీ భవాని,ఈ - కిడ్స్ కో-ఆర్డినేటర్ నూర్, ఉప్పల్ ప్రిన్సిపాల్, వాణి,డి.డి.కాలని, ప్రిన్సిపాల్. సవిత, రామంతాపూర్ ప్రిన్సిపాల్. సరిత, నారాయణ గూడ ప్రిన్సిపాల్ అర్నిత్ కౌర్, చార్మినార్ ప్రిన్సిపాల్, శారద.తార్నాక ప్రిన్సిపాల్ పర్వీన్, హైస్కూల్ ఏ.డి. సురేష్, ఎ.ఓ. మహేందర్ పాల్గొన్నారు.

## బిజెపి మండల పార్టీ అధ్యక్షులు అతుకూరి రాములు ని ఎన్నిక చేయగా సుర్వి రాజును ఎలా ప్రకటిస్తారు బిజెపి మండల పార్టీ



సంస్థాన్ నారాయణపూర్, మార్చి 7 ( వార్త మిర్రర్ ):

యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపూర్ మండల భారతీయ జనతా పార్టీ మండల సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు మండల బిజెపి అధ్యక్షునిగా వావిళ్ళపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ ఆత్కూరి రాములు ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి నూతన కమిటీ మండల బిజెపి నాయకులు తీర్మానం చేయడం జరిగింది.. ఈ తీర్మాన ధ్రువీకరణ పత్రాన్ని జిల్లా పార్టీ కార్యాలయానికి 4తేదీన సమావేశం నిర్వహించి పంపించడం జరిగింది. అందుకు బదులుగా మండలంలోని అల్లందేరి చెరువు గ్రామానికి చెందిన సుర్వి రాజు గౌడ్ పేరుని తప్పుడు సమాచారంతో ప్రకటించడం జరిగింది..ఇది వాస్తవం కాదని మండల నాయకులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు పాల్గొన్నారు



## నేడు మహాశివరాత్రి పర్వదినం

### విద్యుత్ కాంతులతో ముస్తాబైన చింతపల్లి రాజరాజేశ్వర శివాలయం

### శుక్రవారం నుండి సోమవారం వరకు జరుగనున్న కార్యక్రమాలు

### శివపార్వతుల కళ్యాణానికి భక్తులు

### అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ కమిటీ పిలుపు



చింతపల్లి వార్త మిర్రర్ మార్చి 7

మహాశివరాత్రి పర్వదినం హిందువులు ఆచరించే ఒక ముఖ్యమైన పండగ. ఇది శివ, పార్వతుల వివాహం జరిగిన రోజు. ఈరోజు రాత్రి శివుడు తాండవం చేసేరోజు. హిందువుల క్యాలెండరులో ప్రతి నెలలో వచ్చే శివరాత్రిని మాస శివరాత్రి అంటారు. కానీ శీతాకాలం చివర్లో వేసవి కాలం ముందు వచ్చే మాఘ మాసంలో (ఫిబ్రవరి లేదా మార్చి) వచ్చే 13 లేదా 14 వ రోజుని మహాశివరాత్రి అంటారు.ఈనెల 8న జరగనున్న మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా చింతపల్లి శివాలయాన్ని రంగులతో తీర్చిదిద్ది,విద్యుత్ దీపాలతో కనులు మిరుమిట్లు గొలిపేలా ఆలయాన్ని అలంకరించారు. మహాశివరాత్రి సందర్భంగా శుక్రవారం ఉదయం 6.00 గంటలకు శ్రీ విఘ్నేశ్వర పూజ అంకురార్పణ, సర్వ దేవతాహ్వానం,ఏకాదశ రుద్రాభిషేకం, తదితర కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆలయ అర్చకులు తెలిపారు. కార్యక్రమాల అనంతరం రాత్రి 9 గంటలకు స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నామని తెలిపారు. శనివారం రాత్రి అన్నదానం,సాంస్కృతిక కార్యక్రమాలు, సోమవారం ఉదయం 4.30 గంటలకు ఆలయ అర్చకుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గ్రామ ప్రజలచే రథోత్సవం అత్యంత వైభవంగా జరుగుతుందని,రాత్రి సమయంలో స్వామివారి పల్లకి సేవ, కోలాట బృందం చే ఊరేగింపు, దోపోత్సవం, తదితర కార్యక్రమాలు నిర్వహించబడతాయని ఆలయ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి వెంకటయ్య తెలిపారు.



# పద్మశాలి సీనియర్ సభ్యులకు సన్మానం

సంస్థాన్ నారాయణపూర్, మార్చి 7 ( వార్త మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి సీనియర్ సంఘ%శీ% సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోపద్మశాలి సంఘ సభ్యులు, సీనియర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సంస్థాన్ నారాయణపూర్ బిజెపి మండల పార్టీ అధ్యక్షులుగా సుర్వి రాజు గౌడ్ ఎన్నిక



సంస్థాన్ నారాయణపూర్, మార్చి 7( వార్త మిర్రర్ ):

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల అల్లం దేవి చెరువు గ్రామానికి చెందిన సుర్వి రాజు గౌడ్ ను నారాయణపూర్ బిజెపి మండల పార్టీ అధ్యక్షులుగా బీజేపీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ నియమించారు.. ఈ సందర్భంగా రాజు గౌడ్ మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో మండల పార్టీ బాధ్యతలు అప్పగించినందుకు పార్టీ నిబంధనలకు కట్టుబడి పని చేస్తానని, పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తానని సంస్థాన్ నారాయణపుర్ మండల పరిధిలోని గ్రామాలలో కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి గడపగడపకు చేరవేస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ క్షేత్రస్థాయిలో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తానని పేర్కొన్నారు.. దేశంలో ముచ్చటగా మూడోసారి మోడీ సర్కార్ ఏర్పడడం తధ్యమని, దానికోసం సంస్థాన్ నారాయణపుర్ మండలంలోని ప్రజలను చైతన్యపరిచి భువనగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసేలా ప్రజలను చైతన్య పరిచేవిధంగా మా కార్యాచరణ ఉంటుందని అన్నారు.నా నియామకానికి సహకరించిన బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు,బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి,బిజెపి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్,యాదాద్రి భువనగిరి జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్ ,బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్ ,తంగెళ్ల సత్తయ్య ,పార్టీ సీనియర్ నాయకులు సూరపల్లి శివాజీ ,భాస్కర నరసింహ గౌడ్ ,వంగరి రఘు,దాసోజు వెంకటాచారి ,నందగిరి జగత్ గౌడ్ ,జక్కర్తి బిక్షం ముదిరాజ్ ,కుకుడాల మహేందర్ రెడ్డి , బండమీది కిరణ్ ముదిరాజు,ఏనుగు బుచ్చి రెడ్డి, కొర్ర నరేందర్ నాయక్, కొర్ర శంకర్ నాయక్ లకు శక్తి కేంద్ర ఇన్చార్జిలకు మండల పదాధికారులకు,బూత్ అధ్యక్షులకు భారతీయ జనతా పార్టీ నారాయణపూర్ మండల కార్యకర్తలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# రంగారెడ్డి జిల్లా ఆశ వర్కర్ల యూనియన్ ప్రెసిడెంట్ గా లింగంపల్లి శోభ

చేవెళ్ల: మార్చి 07: (వార్త మిర్రర్ న్యూస్): రంగారెడ్డి జిల్లా ఆశా వర్కర్ల యూనియన్ ప్రెసిడెంట్ గా లింగంపల్లి శోభ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా కిష్టాపురం వకుల, ఉపాధ్యక్షురాలిగా చాకలి సువర్ణ, కోశాధికారిగా రజిని, సహాయ కార్యదర్శిగా ప్రమీల ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు లింగంపల్లి శోభ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షురాలిగా నియమించిన రాష్ట్ర కమిటీ అధ్యక్షురాలు మైముదా, ఉపాధ్యాక్షరాలు శ్రీదేవి లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జ్యోతి బీమ్ భరత్ హాజరయ్యారు. నూతనంగా వర్కర్ల యూనియన్ సభ్యులకు జ్యోతి శుభాకాంక్షలు తెలియజేశారు. జ్యోతి మాట్లాడుతూ ఐఎన్ టియుసి యూనియన్ బలోపేతానికి సహకరిస్తానని, ఆశా వర్కర్లకు ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.



## ప్రభుత్వం నిబంధనలు తుంగల తొక్కిన సీ ఎస్ అధికారి సునీత

## విద్యార్థుల జీవితాలతో చెలగాటం

## ఆడుతున్న బాలికల కాలేజ్ సిఎస్ సునీత ను సస్పెండ్ చేయాలి

యు ఎస్ ఎఫ్ ఐ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ సౌభన్::::

దేవరకొండ మార్చి 07 వార్త మిర్రర్ :ప్రభుత్వం అధికారికంగా నిమిషం నిబంధనలు ఎత్తేసి ఐదు నిమిషాల వరకు పెంచడం జరిగింది. కానీ దేవరకొండ బాలికల జూనియర్ కళాశాలలో ప్రభుత్వ నిబంధనలో పనిచేయమంటూ సీఎస్ విద్యార్థికి వివరించడం జరిగింది.విద్యార్థి పేరెంట్స్ కి సమాచారం ఇవ్వడంతో విద్యార్థి పేరెంట్స్ విద్యార్థి సంఘాలు నాయకులు వివరించగా విద్యార్థి మాట్లాడుతూ సమయానికి వచ్చిన అక్కడ ఉన్న గేటు తీయకుండా లోనికి వెళ్లిపోవడం జరిగింది.మళ్లీ అయిదు నిమిషాల తర్వాత విద్యార్థుల పేరెంట్స్ ని విద్యార్థుల మందలించి ఇక్కడి నుంచి మీరు వెళ్లిపోవాలి లేకుంటే మీ మీద పోలీస్ కంప్లేట్ చేయడం జరుగుతుందని చెప్పడం జరిగింది.అక్కడ ఉన్నటువంటి విద్యార్థి సంఘం నాయకుడుయు ఎస్ ఎఫ్ ఐ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ సౌభన్ మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నటువంటి సి ఎస్ ను తక్షణం మే సస్పెండ్ చేయాలంటూ ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోకుండా తన ఇష్ట సారంగను విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న విద్యాశాఖ అధికారులు కనీసం పట్టించుకునే స్థితిలో లేరు విద్యార్థులకు న్యాయం చేయాలంటూ విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు లేనిపక్షనా విద్యాశాఖ అధికారుల మీద జిల్లావ్యాప్తంగా ఆందోళనకు పిలుపునిస్తామని హెచ్చరించారు..

# దేవరకొండలో కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే బాలు నాయక్

## మహిళలు ఆదరించి కాంగ్రెస్ పార్టీని గెలిపించారు

## ప్రజా పాలనలో ఆరు గ్యారెంటీ పథకాలు తప్పక అమలు చేస్తాం

## దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్



దేవరకొండ మార్చి 7 వార్త మిర్రర్ కాంగ్రెస్ పార్టీని మహిళలు అమితంగా అభిమానించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని గత పాలకుల పాలనకు చరమగీతం పాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని కాంగ్రెస్ పార్టీని ఆదరించారని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. దేవరకొండ పట్టణంలో గురువారం నాడు దేవరకొండ నియోజకవర్గం అన్ని మండలాల్లో 245 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ క్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి షాదీముబారక్ లబ్ధిదారులు దళారులను ఆశ్రయించవద్దని ఆయన అన్నారు. దళారుల చేతుల్లో మోసపోయి వారికి లంచంగా డబ్బులను ఇవ్వకూడదని నేరుగా ఎమ్మెల్యే బాలు వాటి సంబంధిత అధికారులను కలిసి వారి యొక్క పనులను చేయించుకోవాలని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని ఆదరించి కాంగ్రెస్ పార్టీ విజయంలో కీలక పాత్ర వహించిన అరు గ్యారంటీల పథకాలను తెలంగాణ రాష్ట్రంలో అమలు పరుస్తున్నామని వాళ్లు తెలిపారు. ఆరు గ్యారంటీలో భాగంగా ఈనెల 11వ తేదీన భద్రాచలంలో గృహలక్ష్మి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని దేవరకొండ నియోజకవర్గం లో అర్హులైన వారికి గృహలక్ష్మి పథకాన్ని అందిస్తామని వారు తెలిపారు. ఈ ప్రజా పనుల్లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజల సౌలభ్యం కోసమే కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన పనిచేస్తుందని వారు తెలిపారు. అదేవిధంగా దేవరకొండ నియోజకవర్గం లో 20045 మంది లబ్ధిదారులకు అందజేసిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చేతులలో దేవరకొండ ఎస్బిఐ మేనేజర్ లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వారి యొక్క చెక్కుల నగదును సకాలంలో వారికి అందించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్డిఓ శ్రీరాములు, దేవరకొండ ఎంపీపీ నల్లగాసు జాను యాదవ్, దేవరకొండ మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, చందంపేట జడ్పిటిసి బుజ్జి లచ్చిరాం నాయక్, చందంపేట ఎంపీపీ పార్వతి చందు నాయక్, ఎండి సిరాజ్ ఖాన్, ఆయా మండలాల ఎమ్మార్వోలు, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



# కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ వృద్ధాశ్రమం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సంస్థాన్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు

సంస్థాన్ నారాయణపూర్, మార్చ్ 7( వార్త మిర్రర్ ):వరంగల్ జిల్లా జనగామలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన సంస్థాన్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు. ఈ కార్యక్రమంలో గుత్త ప్రేమ్ చందర్ రెడ్డి, ఉప్పల లింగస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏపూరి సతీష్, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, ముద్దంగుల నరసింహ, పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ, రాచకొండ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# గుడిపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గా ఎన్నికైన బాలకృష్ణ చౌహాన్

పీ. ఏ.పల్లి మార్చి 07 వార్త మిర్రర్ :గత ప్రభుత్వాల నిరంకుశ పాలనలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డ ప్రతి ఒక్క నాయకునికి గుర్తింపు లభిస్తుందని గుడిపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన బాలకృష్ణ చౌహాన్ అన్నారు.. దేవరకొండ పట్టణంలో గురువారం నాడు దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ చేతుల మీదుగా యువజన కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పార్లమెంట్ ఇంచార్జి కొర్ర రాంసింగ్ నాయక్, పార్లమెంట్ కో ఆర్డినేటర్ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాన్,గుడిపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులు కసిరెడ్డి జయంత్ రెడ్డి, ఆధ్వర్యంలో నియామకాపత్రం అనంతరం ఆయన మాట్లాడుతూ నాడు ప్రతిపక్షం లో ఉండి ఎన్నో ఆటు పోట్లు ఎదుర్కొని గల్లీ నుంచి ఢిల్లీ దాక ఎన్నో సందర్భాలలో జంతర్ మంతర్ దగ్గర ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించామని వారు తెలిపారు..పార్లమెంట్ ముట్టడి, పోరాటాలు చేయడం, మునుగోడు ఉప ఎన్నికలలో రాంసింగ్ నాయక్ తో కలిసి మర్రి గుడ మండలం లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పని చేసామని వారు అన్నారు. యూత్ కాంగ్రెస్ పిలుపులో భాగంగా ఉమ్మడి పి.ఏ.పల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ సభ్యత్వాలు చేయించడంలో కీలకపాత్ర వహించిన బాలకృష్ణ చౌహాన్ గుర్తించి యువజన కాంగ్రెస్ కు ఇచ్చిన మాట ప్రకారం బాలకృష్ణ కు ఈ పదవి ఇవ్వడం జరిగింది అని ఆయన అన్నారు. యువజన కాంగ్రెస్ నాయకులు బాలకృష్ణ స్ఫూర్తిగా తీసుకొని వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో అహర్నిశలు కష్టపడి లక్ష మెజారిటీ దేవరకొండ నియోజకవర్గం తరపున ముఖ్య మంత్రిరేవంత్ రెడ్డికి బహుమతిగా ఇవ్వాలని వారు కోరారు.



# కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ వృద్ధాశ్రమం ప్రారంభోత్సవంలో పాల్గొన్న సంస్థాన్ ఎంపీపీ గుత్తా ఉమాదేవి

సంస్థాన్ నారాయణపూర్, మార్చ్ 7( వార్త మిర్రర్ ): జనగామ జిల్లా శామీర్ పేట గ్రామం లో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా మునుగోడు ఎమ్మెల్యే కోమటరెడ్డి రాజగోపాల్ రెడ్డి 14 కోట్లతో నిర్మించిన వృద్ధాశ్రమం ప్రారంభోత్సవం లో పాల్గొన్న ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి.

# చౌటుప్పల్ మండల బిజెపి నూతన అధ్యక్షులుగా చినుకని మల్లేశం యాదవ్



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 07చౌటుప్పల్ మండల బిజెపి మండల అధ్యక్షునిగా పంతంగి గ్రామనికి చెందిన సీనియర్ బిజెపి నాయకులు చినుకని మల్లేశం యాదవ్ ని బుధవారం బిజెపి భువనగిరి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ ప్రకటించడం జరిగింది.ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన చినుకని మల్లేశం యాదవ్ మాట్లాడుతూ తన ఎంపికకు సహకరించిన రాష్ట్ర కమిటీకి, జిల్లా కమిటీకి, మండల కమిటీకి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. మండలంలోని బిజెపి పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. అయన ఎంపిక పట్ల చౌటుప్పల్ మండల బిజెపి శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.



# ఉపాధి హామీ పనులపై ప్రజా వేదిక

## అవకతవకలు జరిగినచోట రెండు రోజుల్లో సరి చేయాలని డి ఆర్ డి ఓ నాగిరెడ్డి ఆదేశం

చింతపల్లి, వార్త మిర్రర్ మార్చి 7 చింతపల్లి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గురువారం డీఆర్డీవో నాగిరెడ్డి ఎంపీడీవో సుజాత , ఇతర అధికారులతో కలిసి గురువారం ఉపాధి హామీ పనులపై ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. గత 2022/04/1 నుండి 2023/3/31 వరకు జరిగిన పనులపై మండలంలోని 34 గ్రామ పంచాయతీల్లో రూ.2.60 కోట్ల ఉపాధి హామీ పనులు చేసినట్లు డీఆర్డీవో తెలిపారు. అధికారుల బృందం సామాజిక తనిఖీ చేసినట్లు చెప్పారు. హరితహారంలో భాగంగా పెంచిన మొక్కల్లో 15 శాతం చనిపోయినట్లు గుర్తించారని వెల్లడించారు. ఆ మొక్కల స్థానంలో కొత్త మొక్కలను తిరిగి పెంచాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. అవకతవకలు జరిగిన చోట రెండు రోజుల్లో సరి చేయాలని ఆయన ఆదేశించారు.ఈకార్యక్రమంలో అసిస్టెంట్ డిఆర్డిఓ నవీన్ కుమార్,ఏపీవో రవీందర్, ఎంపీడీవో సుజాత,ఎంపిఓ,ఏపీ ఓ శౌరి రెడ్డి, విజిలెన్స్ విభాగంహ్ ఫయాజ్, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# పల్లెర్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్న విద్యార్థులు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 07 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో గురువారం రోజు స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గా మేడి సత్యప్రియ. మాట్లాడుతూ మేము బాగా చదివి భవిష్యత్తులో ఇలాంటి మంచి ఉన్నత స్థాయికి వెళ్తామని ఆ దిశగా మేము పాటుపడతామని అన్నారు ఎమ్మెల్యేగా సంఘపాక బిట్టు ఎంపీపీగా వస్తుపుల రక్షిత, వస్తుపుల జాహ్నవి, డీఈవో జొన్నపాల ప్రవీణ్ కుమార్, ఎంపీడీఓ గా మేడి యశ్వంత్ తేజ, జడ్పిటిసి సంఘ పాక పవిత్ర, హెడ్మాస్టర్ వస్తుపుల సమీర్ , తెలుగు సార్ ఎడ్ల సందీప్ , మ్యాస్ సార్ వస్తుపుల రితిక్ తేజ, స్టూడెంట్స్ మేడి మాధవి అఖిల మేడి మల్లేష్ .ఈ కార్యక్రమంలో శ్యామల మేడం , స్కూల్ చైర్మన్ జన్నపాలస్వామి, పేరెంట్స్ మేడి శ్రీనివాస్ సింధుజ సంఘపాక సతీష్ కృష్ణవేణి వస్తుపుల జంగులు నాగరాణి వస్తువుల పాపయ్య మంజుల ఎడ్ల సహదేవ మహేశ్వరి జొన్నపాల స్వామి సునీత మేడి కరుణాకర్ శైలజ సంఘ పాక శ్రీరాములు పద్మ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ నర్సరీని సందర్శించిన గ్రామ ప్రత్యేక అధికారి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 07 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామ పంచాయతీ నర్సరీని గురువారం రోజున పరిశీలించిన గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి ఇరిగేషన్ శాఖ డీఈఈ ఎం సునీల్ ప్రసాద్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శికి, ఉపాధి హామీ ఏఫ్ఏకి, వనసేవకురాలికి, గ్రామ పంచాయతీ సిబ్బందికి పలు సలహాలు సూచనలు చేసారు. వీరివెంటా పంచాయతీ కార్యదర్శి వి రమేష్, ఏఫ్ఏ ఎన్ రవిందర్ రెడ్డి, వనసేవకురాలు తోల్పునూరి నర్సమ్మ, గ్రామ పంచాయతీ సిబ్బంది కోల మచ్చగిరీ, కోల మల్లయ్య, వేముల రాములమ్మ ఉన్నారు.

## ఉపాధి హామీ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 07 :



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలోని పలు గ్రామాల్లో ఉపాధి హామీ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం ముమ్మరంగా కోనసాగుతున్నాయి. తిమ్మాపురం గ్రామ పంచాయతీ నందు తాజా మాజీ సర్పంచ్ కొమిరెల్లి రాంరెడ్డి ఆధ్వర్యంలో సీసీ రోడ్డు పనులు పూర్తి చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఎంపీ ప్రస్తుత రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎంపీగా ఉన్న సమయంలో వారి నిధుల నుంచి మంజూరు చేసినట్లు తెలిపారు. అందుకుగాను మంత్రి వెంకట్ రెడ్డికి, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి ధన్యవాదాలు తెలియజేసారు. వీరివెంటా తాజా మాజీ ఉప సర్పంచ్ తోల్పునూరి అంజయ్య గౌడ్,కందడి అంజిరెడ్డి,తుమ్మల గోపాల్ రెడ్డి, కొమిరెల్లి నరెందర్ రెడ్డి,కొమిరెల్లి జంగా రెడ్డి, తదితరులు ఉన్నారు.

## ఆత్మకూరు(ఎం)మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన గజరాజు కాశీనాథ్



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 07 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం గురువారం రోజున భారతీయ జనతా పార్టీ ఆత్మకూరు మండల అధ్యక్షునిగా గజరాజు కాశీనాథ్ ఎన్నిక. ఈ సందర్భంగా కాశీనాథ్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ కి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లుకి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూరు అశోక్ గౌడ్ కి రాష్ట్ర నాయకులు తుమ్మల మురళీధర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. మరియు రాష్ట్ర జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలియజేసారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ మండలంలో బిజెపి పార్టీని పటిష్టంగా తయారు చేస్తానని తెలిపారు. బిజెపి మండల పార్టీ అధ్యక్షుడిగా గజరాజు కాశీనాథ్ ఎన్నికైన వేలా వారికి మీత్రులు, శ్రేయోభిలాషులు, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఎంఎన్ విద్యా మందిర్ హై స్కూల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

దేవరకొండ మార్చి 07 వార్త మిర్రర్ :దేవరకొండ మండలంలోని మైనంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఎంఎన్ విద్యామందిర్ హైస్కూల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొర్ర గౌతమి రామ్ సింగ్ ఎంపీటీసీ,కొర్ర రామ్ సింగ్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,పంచాయతీ సెక్రెటరీ వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొర్ర గౌతమి రామ్ సింగ్ మాట్లాడుతూ అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు, మహిళలు ప్రతి రంగంలో రాణిస్తున్నారని మహిళా సాధికారతకు ప్రభుత్వాల యొక్క కృషి కూడా ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు,మహిళా శక్తి ప్రతి రంగంలో ఉందని మహిళలు నిరూపిస్తున్నారని చెప్పారు, మహిళా సాధికారతకు ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి కాబట్టే నేను ఈ రోజు ఎంపీటీసీ కాగలిగానని చెప్పారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయురాల్లు ఎంపిటిసి ని సన్మానించారు,అదేవిధంగా ఎంపిటిసి మహిళా ఉపాధ్యాయురాల్లను సన్మానించారు. ఈ యొక్క కార్యక్రమంలో కరస్పాండెంట్ పి నరేష్ చారి,ప్రిన్సిపల్ బెజవాడ శంకర్ గౌడ్,ఉపాధ్యాయురాల్లు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

చింతపల్లి, వార్తమిర్రర్ మార్చి7లింగ సమాన ప్రపంచం కోసం మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు, వారిని అగ్రగామిగా ఉండేలా ప్రోత్సహించేందుకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను చింతపల్లి మండలం ఉప్పరపల్లి పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు జల్లెల యాదయ్య ఉపాధ్యాయులతో ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం మహిళలు ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీచర్ హైమ, అంగన్వాడి టీచర్ రమణ, హెల్పర్ లక్ష్మమ్మ, మనెమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.



## కొడవటూరు ఆలయ నూతన కమిటీ ప్రమాణస్వీకారం

బచ్చన్నపేట వార్త మిర్రర్ మార్చ్ 07: జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలో ప్రసిద్ధి చెందిన కొడవటూరు గ్రామంలోని స్వయం భూ శ్రీ సిద్దేశ్వర స్వామి దేవస్థానం నూతన ఆలయ కమిటీ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ గా గాలి కృష్ణ కమిటీ సభ్యులుగా గుంటిపల్లి హరినాథ్ ఏలేటి సిద్ధిరాములు ఆరేళ్ల భాస్కర్ నిమ్మ కరుణాకర్ రెడ్డి జంగిటి కళ్యాణి నరేష్ వల్లాల సత్యనారాయణ భైరగొని కనకయ్య గౌడ్ ఈర్ల శివరాములు సానిక రాజు నియమితులయ్యారు. ఈ ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి హాజరై నూతన ఆలయ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కమిటీ సభ్యులు సమన్వయంతో వారి వారి బాధ్యతలను నెరవేరుస్తూ ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ బీఎస్పీ పొత్తుకు కారణమైన సామాజిక తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్...తాళ్ల అజయ్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 7... బిఆర్ఎస్ బిఎస్పి పొత్తుకు (ఎస్ టి ఎస్ ఏ) సామాజిక తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్ ఉద్యమమే కారణమని ఎస్ టి ఎస్ ఏ వ్యవస్థాపక అధ్యక్షుడు తాళ్ళ అజయ్ పేర్కొన్నారు. 90 శాతం జనాభా కలిగిన ఎస్సీ,ఎస్టీ,బిసి ల పోరాట ఫలితమైన తెలంగాణ రాష్ట్రంలో మొదటగా అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ దళిత ముఖ్యమంత్రి హామీని విస్మరించడంతో పాటు ఎస్సీ, ఎస్టీ ,బీసీ వర్గాల ఆత్మగౌరవాన్ని ప్రశ్నార్థకం చేసింది. తద్వారా ప్రజల ఆగ్రహానికి గురైంది. అదే సమయంలో 2023 సార్వత్రిక ఎన్నికలకు ముందు అక్టోబర్ 9న ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా ఏర్పాటు అయిన సామాజిక తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్ రాజకీయంగా ప్రజలందరూ చైతన్యంగా ఉండే ఎన్నికల సమయంలో మరుగున పడ్డ సామాజిక తెలంగాణ నినాదాన్ని మళ్లీ తెరపైకి తెచ్చి ఓయూ కేంద్రంగా బలంగా వినిపించింది. భారత రాష్ట్ర సమితిగా ఏర్పాటై తెలంగాణ ఉద్యమ సెంటిమెంట్ ను వదులుకొని బీఆర్ఎస్ అధికారం కోల్పోయిందని తెలంగాణ సెంటిమెంట్ గల పార్టి భారత రాష్ట్ర సమితి గా ఎన్నికల అనంతరం కొత్త నినాదాలతో ఉనికిని కాపాడుకునే ప్రయత్నం చేసిందన్నారు. దానిలో భాగంగానే కేటీఆర్, జై భీమ్ నినాదాలతో కార్యక్రమాలలో పాల్గొనడం ఆటోల్లో తిరగడం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో కల్వకుంట్ల కవిత అసెంబ్లీ ప్రాంగణంలో పూలే విగ్రహ ఏర్పాటుకు ఉద్యమం నిర్వహించడం ద్వారా తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొని వెనక్కి తగ్గడం జరిగిందన్నారు. దీనితో ప్రధాన చర్చగా సామాజిక తెలంగాణ నినాదం అసెంబ్లీలో యెన్నం శ్రీనివాసరెడ్డి ద్వారా ప్రస్తావించబడింది. ఇటీవల ప్రభుత్వ ప్రతినిధిగా ఉన్న కోదండరాం ఓ.యూ లో జరిగిన ఒక కార్యక్రమంలో కూడా సామాజిక తెలంగాణ ప్రస్తావనను తీసుకురావడం జరిగిందన్నారు. రాజకీయ కోణంలో సామాజిక తెలంగాణ నినాదానికి ప్రత్యామ్నాయంగా బీఎస్పీ తో పొత్తు ద్వారా రాజకీయ ఎత్తుగడను బీఆర్ఎస్ తీసుకుందన్నారు. ఈ సం దర్భంగా మరుగున పడిన సామాజిక తెలంగాణ నినాదాన్ని మళ్లీ తెరపైకి తీసుకువచ్చి రాజకీయ వర్గాల్లో ప్రధాన చర్చగా నిలబెట్టిన ఘనత ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా పనిచేస్తున్న సామాజిక తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్ కి దక్కిందను కుంటున్నానని చెప్పారు. ఈ విధంగా ప్రజలందరి సహకారంతో సామాజిక ఉద్యమ శక్తులను ప్రజలు ఆదరించి 2029 లో జరగబోయే ఎన్నికల్లో ఎస్సీ ఎస్టీ బీసీల కలయికలో సామాజిక తెలంగాణ ప్రభుత్వం ఏర్పాడాలని ఆకాంక్షిస్తున్నామని తెలిపారు.



## శివ స్వాముల ఇరుముడి కార్యక్రమానికి హాజరైన మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి, చిలక మధుసూదన్ రెడ్డి

### పోచారం గ్రామంలో ఘనంగా శివ స్వాముల ఇరుముడి కార్యక్రమం

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి మార్చి 7ఇబ్రహీంపట్నం మండలం పోచారం గ్రామంలో గురువారం మధ్యాహ్నం మల్లికార్జున స్వామి దేవాలయ ఆవరణలో కాంగ్రెస్ నాయకుడు తాళ్లపల్లి వెంకటేష్ ఆద్వర్యంలో నిర్వహించిన శివ స్వాముల ఇరుమడిపూజకు హాజరై శివ స్వాముల అనుగ్రహం పొందిన టిపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి, కాంగ్రేస్ పార్టీ యువనాయకుడు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి గారు. నాయకులు ఇరువురిని శాలువాలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మంకాల దాసు, మంకాల కరుణాకర్ ,పెద్దిగారి శ్రీకాంత్ ,లిక్కి వెంకటరెడ్డి, భరత్ రెడ్డి,సాయి సంజు, మహేందర్ , బుల్లెట్ మహేష్ ,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఐద్వ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 07 చౌటుప్పల్ మండల మున్సిపాలిటీ ఐద్వా కమిటీల ఆధ్వర్యంలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ దండ హిమబిందు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐద్వ నాయకులు బొట్టుపల్లి అనురాధ, అవ్వారు రామేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల నుంచి ఎలాంటి ఫీజు లేకుండా ఎల్ఆర్ఎస్ ప్లాట్లను రెగ్యులరైజేషన్ చేయాలి

### ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఉచితంగా చేయాలి

### దేవరకొండ మాజీ శాసనసభ్యులురవీంద్ర కుమార్

దేవరకొండ మార్చి 07 వార్త మిర్రర్ :ప్రజల నుంచి ఎలాంటి ఫీజు లేకుండా ఎల్ఆర్ఎస్ ప్లాట్లను రెగ్యులరైజేషన్ చేయాలని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ డిమాండ్ చేశారు. గురువారం దేవరకొండ పట్టణంలో ఎలాంటి చార్జీలు లేకుండా ఎల్ఆర్ఎస్ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆర్డీవో కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ మాట్లాడుతూ....అధికారంలోకి రాగానే ఎల్ఆర్ఎస్ను ఉచితంగా చేస్తామని చెప్పి, తీరా అధికారంలోకి రాగానే మాట మార్చిన కాంగ్రెస్ పార్టీ నేతలు అని ఆయన అన్నారు. ఎల్ఆర్ఎస్ పేరిట 25 లక్షల మంది దరఖాస్తుదారుల నుంచి రూ.20 వేల కోట్ల వరకు వారి రక్త మాంసాలను పీల్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు..ఎల్ఆర్ఎస్ను కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఉచితంగా అమలు చేస్తామంటూ హామీ ఇచ్చిన కాంగ్రెస్... అధికారంలోకి రాగానే ప్రజలను పీడిస్తున్నారని మండిపడ్డారు. అప్పుడు ఎల్ఆర్ఎస్ వద్దు అంటూ మాట్లాడిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడు ఎందుకు మౌనం వహించారో ప్రజలకు చెప్పాలి డిమాండ్ చేశారు. గతంలో ఇచ్చిన హామీకి కట్టుబడి ఉండాలని అన్నారు. గత ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ కోసం మార్గదర్శకాలు రూపొందించినప్పుడు, ఇదే కాంగ్రెస్ నేతలు అడ్డగోలుగా మాట్లాడినరు అని ఆయన అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇచ్చిన హామీ మేరకు ఎల్ఆర్ఎస్ కార్యక్రమంలో ఎలాంటి ఫీజులు వసూలు చేయబోమని ప్రకటించాలని, లేకుంటే భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెలుగురి వల్లపు రెడ్డి,వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,బోయపల్లి శ్రీనివాస్ గౌడ్,ముక్కమల్ల బాలయ్య,తోటకురి పరమేష్,రమావత్ మోహన్ కృష్ణ,వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, జర్పుల లోక్య నాయక్, ఎర్ర యాదగిరి,రమావత్ తూలిసిరాం, జయప్రకాష్ నారాయణ,ఇలియస్,నల్లగసు సత్యనారాయణ,వాడిత్య బాలు,బాబా, గుడేటి సత్యం,వెంకటయ్య, చారి,శంకర్ నాయక్,శ్రీను,తదితరులు ఉన్నారు.

## నగర ప్రజలకు శివరాత్రి శుభాకాంక్షలు.. డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి



సికింద్రాబాద్ వార్త మిర్రర్ మార్చి 7..తెలంగాణ ప్రజలకు మరియు గ్రేటర్ హైదరాబాద్ నగర పజలందరికి మహా శివరాత్రి పండుగ శుభాకాంక్షలని నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ మాహా దేవదేవుని ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆశిస్తూ, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి తెలిపారు.



## ఎలిమినేటి మాధవరెడ్డి సేవలు మరువలేనివి

### తెదేపా చౌటుప్పల్ మండల పార్టీ అధ్యక్షులు ఎండి హన్ను

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 07

దివంగత మాజీ హెూంశాఖ మంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి 24 వర్ధంతిని చౌటుప్పల్ లో గురువారం తెలుగుదేశం మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు ఎండి హన్ను ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వర్గీయ ఎలిమినేటి మాధవరెడ్డి ఆశయ సాధన కోసం ఎల్లప్పుడు కృషి చేస్తామని ఉమ్మడి నల్లగొండ జిల్లాకు ఆయన చేసిన సేవలను స్మరించుకుంటు కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిలివేరు నరసింహ, గుమ్మడి అంజిరెడ్డి, నల్ల పర్వతాలు యాదవ్, అశోక్ గౌడ్, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, కోటేశ్వర్, మోహిముద్దీన్, రామ్ రెడ్డి, గోవింద చారి, సుంకరి జంగయ్య, బిక్షపతి, పాండు, దశరథ, మధు, వెంకటేష్, భూపాల్, గణేష్, గజేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

## బహుజనులను మోసం చేస్తున్న ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్.... ప్రొ..గాలి వినోద్ కుమార్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 7... బహుజనులను మోసం చేస్తున్న బీఎస్పీ అగ్రవర్ణాల ఏజెంట్ గా ఆర్ఎస్పి మారారని ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఉస్మానియా యూనివర్సిటీలో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల దాకా తెలంగాణ కెసిఆర్ పాలనను దొరల గడిలను కూలగొట్టి ఏనుగుపై ఎక్కి ముఖ్యమంత్రిని అవుతానన్న బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్పి చెప్పడం జరిగిందని ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ గుర్తు చేశారు. బహుజనులను మోసం చేసి అగ్రవర్ణాల ఏజెంట్గా మారి కేవలం తన స్వార్థం కోసం టిఆర్ఎస్ తో అనైతికంగా పార్లమెంటు ఎన్నికల్లో పొత్తు పెట్టుకోవడాన్ని పూర్తిగా ఖండిస్తున్నామని దళిత క్రైస్తవ దండోరా జాతీయ కన్వీనర్ ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ విమర్శించారు. బిఆర్ఎస్ బీఎస్పీ పొత్తు బిజెపికి మేలు చేసి దేశంలో మనువాద పార్టీ మళ్లీ అధికారంకు రావడానికి దళితుల సాంప్రదాయ కాంగ్రెస్ ఓట్ బ్యాంకు ను కొల్లగొట్టడానికి ఈ అనైతిక బహుజన సిద్ధాంతా వ్యతిరేక బిఆర్ఎస్ తో బీఎస్పీ పొత్తు పెట్టుకుందని ఆర్ ఎస్ పి అగ్రవర్ణాల ఏజెంట్ గా మారి బహుజనులు అధికారంలోకి రాకుండా తానే అడ్డుగా మారాడని ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ ఆరోపించారు.

# భారతదేశంలో ఐదుగురు అత్యంత సంపన్న మహిళలు ఎవరో తెలుసా



భారత దేశంలో ప్రపంచంలోని ధనవంతుల ప్రస్తావన వచ్చినప్పుడల్లా పురుషుల పేర్లను ఎక్కువగా ప్రస్తావిస్తారు. అది బిల్ గేట్స్ లేదా మార్క్ జుకర్‌బర్గ్ లేదా ముఖేష్ అంబానీ కావచ్చు. అయితే భారతదేశంలో అత్యంత సంపన్న మహిళ ఎవరో తెలుసా? లేక దేశంలోని అత్యంత సంపన్న మహిళల్లో ఎవరి పేరు ఉందో తెలుసా? దేశంలోని 5 ధనవంతులైన మహిళల గురించి తెలుసుకుందాం. భారత దేశంలో ప్రపంచంలోని ధనవంతుల ప్రస్తావన వచ్చినప్పుడల్లా పురుషుల పేర్లను ఎక్కువగా ప్రస్తావిస్తారు. అది బిల్ గేట్స్ లేదా మార్క్ జుకర్‌బర్గ్ లేదా ముఖేష్ అంబానీ కావచ్చు. అయితే భారతదేశంలో అత్యంత సంపన్న మహిళ ఎవరో తెలుసా? లేక దేశంలోని అత్యంత సంపన్న మహిళల్లో ఎవరి పేరు ఉందో తెలుసా? దేశంలోని 5 ధనవంతులైన మహిళల గురించి తెలుసుకుందాం.భారతదేశంలోని 5 అత్యంత సంపన్న మహిళలు వీరేసావిత్రి జిందాల్: భారతదేశంలోని అత్యంత సంపన్న మహిళల జాబితాలో సావిత్రి జిందాల్ అగ్రస్థానంలో నిలిచారు. ఆమె భారతదేశంలోనే అత్యంత సంపన్న మహిళ. సావిత్రి జిందాల్‌జిందాల్ గ్రూప్ చైర్మన్. ఆమె దేశంలోని అత్యంత సంపన్నుల జాబితాలో ఆరో స్థానంలో నిలిచింది. మహిళల జాబితాలో మొదటి స్థానంలో ఉంది. ఫోర్బ్స్ రియల్ టైమ్ బిలియనీర్ల జాబితాలో జిందాల్ 94వ స్థానంలో ఉన్నారు. 73 ఏళ్ల సావిత్రి నికర విలువ 17 బిలియన్ డాలర్లు (రూ. 13,91,31,82,50,000). భర్త చనిపోవడంతో వ్యాపారం నిర్వహిస్తోంది. సావిత్రి జిందాల్ తర్వాత రోష్నీ నాడార్ మల్హోత్రా, రేఖా ఝున్‌జున్‌వాలా, ఫల్గుణి నాయర్, కిరణ్ మజుందార్ షాల పేర్లు దేశంలోని టాప్ బిలియనీర్ మహిళల జాబితాలో ఉన్నాయి.రోష్నీ నాడార్: దేశంలోని టాప్-5 సంపన్న మహిళల్లో రోష్నీ నాడార్ మల్హోత్రా కూడా ఉన్నారు. గతేడాది విడుదలైన ప్రముఖ సంపన్న మహిళల నివేదిక ప్రకారం రోష్నీ నాడార్ మొత్తం సంపద రూ.84,330 కోట్లు. రోష్నీ నాడార్ హెచ్‌సిఎల్ చైర్‌పర్సన్. రోష్నీ తండ్రి శివ్ నాడార్ భారతదేశంలో మూడవ అత్యంత సంపన్న వ్యక్తి. ఇవి కూడా చదవండిరేఖా ఝున్‌జున్‌వాలా: బిగ్ బుల్‌గా పేరుగాంచిన రాకేష్ జున్‌జున్‌వాలా ఎవరో తెలియదు. అతను స్టాక్ మార్కెట్‌లో అనుభవజ్ఞుడైన పెట్టుబడిదారు. అతని భార్య రేఖా ఝున్‌జున్‌వాలా దేశంలోని టాప్-5 సంపన్న మహిళల్లో ఒకరు. రేఖా జున్‌జున్‌వాలా నికర విలువ 5.9 బిలియన్ డాలర్లు లేదా రూ. 47,650.76 కోట్లు. రేఖా ఝున్‌జున్‌వాలా పోర్ట్‌ఫోలియోలో టైటాన్, స్టార్ హెల్త్ మరియు అలైడ్ ఇన్సూరెన్స్, మెట్రో బ్రాండ్‌లు ఉన్నాయి.ఫల్గుణి నాయర్: ఫల్గుణి నాయర్ బ్యూటీ ప్రొడక్ట్ ఇండస్ట్రీలో సుపరిచితమైన పేరు. వ్యవస్థాపకురాలు. కంపెనీలో సగం వాటా నాయర్‌కు ఉంది. దేశంలోని టాప్ బిలియనీర్ మహిళల్లో నాయర్ పేరు కూడా ఉంది. అతని మొత్తం సంపద 2.7 బిలియన్ డాలర్లు లేదా రూ.22,192 కోట్లు. నాయర్ 2012లో %చీఎఙఖ%ని స్థాపించారు. ఈ కంపెనీకి 1500 కంటే ఎక్కువ బ్రాండ్‌ల పోర్ట్‌ఫోలియో ఉంది.కిరణ్ మజుందార్ షా: దేశంలోని టాప్ బిలియనీర్ మహిళల జాబితాలో కిరణ్ మజుందార్ షా పేరు కూడా ఉంది. షా బయోకాన్ చైర్‌పర్సన్. అతని నికర విలువ 2 బిలియన్ డాలర్లు లేదా రూ.16,438 కోట్లు. షా 1978లో బయోకాన్‌ను ప్రారంభించారు.మరిన్ని బిజినెస్ వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి




## ఈపీఎఫ్ జాయింట్ డిక్లరేషన్ అంటే ఏమిటి? దానితో ప్రయోజనాలు ఏమిటి? తెలుసుకుందాం

అటువంటి పత్రాల్లో చాలా ప్రాధాన్యమైనది జాయింట్ డిక్లరేషన్ ఫారం(జేడీఎఫ్). ఇది ఉద్యోగితో పాటు ఆ ఉద్యోగి పని చేసే కంపెనీ ఇద్దరు కలిసి పీఎఫ్ కమిషనర్ కు సమర్పించే పత్రం. ఒకవేళ పీఎఫ్ ఖాతాలో ఏదైనా సమాచారం తప్పుగా ఉంటే దానిని సరిదిద్దడానికి ఈ ఫారం తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో ఈ పత్రాన్ని ఎలా సమర్పించాలి? తెలుసుకుందాం. ప్రతి ఉద్యోగికి ప్రావిడెంట్ ఖాతా ఉంటుంది. ఎంప్లాయి ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్(ఈపీఎఫ్‌ఓ) దీనిని నిర్వహిస్తుంది. ప్రతి నెలా ఉద్యోగి జీతం నుంచి కొంత మొత్తం ఈ ఖాతాలో జమవుతుంది. పదవీవిరమణ సమయంలో భద్రత కోసం ఈ ఖాతా ప్రభుత్వమే ఈపీఎఫ్‌ఓ ద్వారా నిర్వహిస్తుంది. దీనిలో నమోదయ్యే ప్రతి వ్యక్తిగత వివరం, పత్రాలు అన్నీ సక్రమంగా ఉండాలి. లేకపోతే ఇబ్బందులు పడే అవకాశం ఉంటుంది. అటువంటి పత్రాల్లో చాలా ప్రాధాన్యమైనది జాయింట్ డిక్లరేషన్ ఫారం(జేడీఎఫ్). ఇది ఉద్యోగితో పాటు ఆ ఉద్యోగి పని చేసే కంపెనీ ఇద్దరు కలిసి పీఎఫ్ కమిషనర్ కు సమర్పించే పత్రం. ఒకవేళ పీఎఫ్ ఖాతాలో ఏదైనా సమాచారం తప్పుగా ఉంటే దానిని సరిదిద్దడానికి ఈ ఫారం తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో ఈ పత్రాన్ని ఎలా సమర్పించాలి? ఆన్ లైన్ లోనే చేయొచ్చా? దాని వల్ల ప్రయోజనం ఏంటి? వంటి పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం..జాయింట్ డిక్లరేషన్ ఫారమ్ ప్రయోజనం ఏమిటి? ఈపీఎఫ్ రికార్డులను అప్‌డేట్ చేయడానికి, వాటిని కచ్చితమైనదిగా ఉంచడానికి జేడీఎఫ్ కీలక పాత్ర పోషిస్తుంది. ఎందుకంటే ఉద్యోగులు ఏదైనా వ్యత్యాసాలను సరిదిద్దడానికి లేదా పేరు, పుట్టిన తేదీ, సంప్రదింపు వివరాలు లేదా వారి ఈపీఎఫ్ ఖాతాకు లింక్ చేయబడిన బ్యాంక్ ఖాతా సమాచారం వంటి వారి వ్యక్తిగత సమాచారాన్ని నవీకరించడానికి అనుమతిస్తుంది. అదనంగా, ఇది తమ ఉద్యోగుల ఈపీఎఫ్ రికార్డులలో అవసరమైన సర్దుబాట్లు చేయడానికి యజమానులను అనుమతిస్తుంది. నియమాలకు అనుగుణంగా ఈపీఎఫ్ ఖాతాల అతుకులు లేని నిర్వహణను నిర్ధారిస్తుంది. ఆన్‌లైన్‌లో ఎలా అప్‌డేట్ చేయాలి?సాంకేతికత అభివృద్ధి చెందడంతో ఈపీఎఫ్ వివరాలను నవీకరించడం మరింత సౌకర్యవంతంగా, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా అందుబాటులోకి వచ్చింది. ఆన్‌లైన్‌లో జాయింట్ డిక్లరేషన్ ఫారమ్‌ని ఉపయోగించి ఈపీఎఫ్ సమాచారాన్ని ఎలా అప్‌డేట్ చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.. దే.. ఏడాదిలో 20శాతం వరకూ రాబడి..ఈపీఎఫ్‌ఓ ??పోర్టల్‌ని సందర్శించండి %ఫ్ట్రజాం://ఌఌఌ.వజూటఅఅఎఖు.స్త్రశీజ.అఅ/మీ ఖాతాకు సంబంధించిన యునివర్సల్ అకౌంట్ నంబర్(యూఏఎన్), పాస్‌వర్డ్ ఉపయోగించి లాగిన్ చేయండి.ఒకసారి లాగిన్ అయిన తర్వాత ??పోర్టల్‌లోని 'ఆన్‌లైన్ సేవలు' విభాగానికి నావిగేట్ చేయండి.ఈపీఎఫ్ వివరాలను నవీకరించడానికి లేదా సరిచేయడానికి ఎంపిక కోసం చూడండి. జాయింట్ డిక్లరేషన్ ఫారమ్ (జేడీఎఫ్) ఎంచుకోండి.కచ్చితమైన వివరాలతో జేడీఎఫ్ ని పూర్తి చేయండి. అన్ని ఫీల్డ్‌లు సరిగ్గా నింపండి.సపోర్టింగ్ డాక్యుమెంట్‌లను అటాచ్ చేయండి. మీ అప్‌డేట్ లేదా దిద్దుబాటు ఆధారంగా మీరు మీ ఆధార్ కార్డ్, పాన్ కార్డ్ లేదా బ్యాంక్ పాస్‌బుక్ కాపీ వంటి సపోర్టింగ్ డాక్యుమెంట్‌లను జోడించాల్సి ఉంటుంది.అందించిన సమాచారాన్ని ధృవీకరించిన తర్వాత ఫారమ్‌ను సమర్పించండి. ఈపీఎఫ్‌ఓ ??పోర్టల్ ద్వారా జేడీఎఫ్ ని ఆన్‌లైన్‌లో సమర్పించండి.మీరు అప్‌డేట్‌లు ి ప్రాసెస్ అయ్యాయని నిర్ధారించుకోవడానికి ఈపీఎఫ్‌ఓ ??పోర్టల్ ద్వారా మీ జేడీఎఫ్ సమర్పణ స్థితిని ట్రాక్ చేయవచ్చు. మరిన్ని బిజినెస్ వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి..

# దేశంలోని అన్ని ప్రైవేట్ సంస్థల ఉద్యోగులకు శుభవార్త.. ఈ ఏడాది జీతం ఎంత పెరుగుతుందో తెలుసా



ప్రస్తుతం రోజుల్లో ఖర్చులు పెరిగిపోయాయి. అన్ని వస్తువుల ధరలు సైతం పెరిగిపోతున్నాయి. ద్రవ్యోల్బణం పెరుగుదల కారణంగా ఉద్యోగులు తమ జీతాల పెంపుపై ఆశలు పెట్టుకున్నారు. గతంలో కరోనా సమయంలో ఎన్నో ఉద్యోగాలు పోయాయి. ఉద్యోగంలో ఉన్న చాలా మందికి జీతాల్లో సైతం కోత విధించాయి కంపెనీలు. కరోనా తర్వాత సంస్థలు మెల్లమెల్లగా పుంచుకున్నాయి. కరోనా తర్వాత కూడా గత ఏడాది కిందట చాలా కంపెనీలు తమ ఉద్యోగులను సైతం.. ప్రస్తుతం రోజుల్లో ఖర్చులు పెరిగిపోయాయి. అన్ని వస్తువుల ధరలు సైతం పెరిగిపోతున్నాయి. ద్రవ్యోల్బణం పెరుగుదల కారణంగా ఉద్యోగులు తమ జీతాల పెంపుపై ఆశలు పెట్టుకున్నారు. గతంలో కరోనా సమయంలో ఎన్నో ఉద్యోగాలు పోయాయి. ఉద్యోగంలో ఉన్న చాలా మందికి జీతాల్లో సైతం కోత విధించాయి కంపెనీలు. కరోనా తర్వాత సంస్థలు మెల్లమెల్లగా పుంచుకున్నాయి. కరోనా తర్వాత కూడా గత ఏడాది కిందట చాలా కంపెనీలు తమ ఉద్యోగులను సైతం తొలగించాయి. ఇప్పుడు కూడా కొన్ని కంపెనీలు ఉద్యోగులను తొలగిస్తున్నాయి. అయితే ఇలాంటి పరిస్థితుల్లో ఉద్యోగుల వేతనాలు పెంపుపై కూడా ప్రభావం పడింది. ఇప్పుడు ఉద్యోగులు ఆశగా ఎదురు చూస్తున్నారు. ఈ సంవత్సరంలో జీతాలో ఎంత పెరుగుతాయన్నది కొంత ఆందోళన చెందుతున్నారు. ఏడాదిపాటు అవిశ్రాంతంగా శ్రమించిన అన్ని రంగాల కార్మికులు వేతనాల పెంపు కోసం ఎదురు చూస్తున్నారు. ధరల పెరుగుదల ఏర్పాటు విధానం కారణంగా జీతం పెరగకపోతే, సమస్య ఉండవచ్చు. దేశంలోని ప్రైవేట్ సంస్థలు ఈ ఏడాది తమ జీతాలను పెంచుతాయా అనే ప్రశ్న చాలా మంది లేవనెత్తుతున్నారు. దేశంలోని కంపెనీలు 2024లో కార్మికుల వేతనాన్ని సగటున 9.6 శాతం పెంచే అవకాశం ఉందని, ఇది గత ఏడాది పెరుగుదలతో సమానమని ఒక అధ్యయనం చెబుతోంది. కన్సల్టెన్సీ సంస్థ %జ్% నివేదిక ఈ నివేదికను తెలియజేసింది. మొత్తం ఉద్యోగుల తొలగింపు రేటు గతేడాది 21.2 శాతం నుంచి 18.3 శాతానికి పడిపోయిందని నివేదిక పేర్కొంది. రాబోయే కొన్నేళ్లలో ఇది మరింత తగ్గే అవకాశం ఉంది. నివేదిక ప్రకారం, ఇ-కామర్స్ రంగం 2024లో అత్యధిక వేతన వృద్ధి 10.9 శాతంగా ఉంటుందని అంచనా. ఆ తర్వాత ఆర్థిక సేవల్లోని కార్మికుల జీతాలు 10.1 శాతం పెరగవచ్చు. వివిధ రంగాలకు చెందిన 80 సంస్థల నుంచి వచ్చిన డేటా ఆధారంగా ఈ నివేదికను రూపొందించారు. ఈ కంపెనీల్లో సగటు ఉద్యోగుల సంఖ్య 5,000-10,000 మధ్య ఉంటుంది. ఈవై ఇండియా ప్రకారం.. భారతీయ కంపెనీలలో మొత్తం సగటు జీతం, ఇ-కామర్స్, ఫైనాన్షియల్ సర్వీసెస్ వంటి కొన్ని రంగాలలో గణనీయమైన జీతాలు పెరిగే అవకాశం ఉంది.




## రిటైర్డ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### రిటైర్డ్ మెంటు రోజే మెడికల్ కార్డు పెన్షన్ ఆర్డర్లు ఇవ్వాలి : సిఐటీయు డిమాండ్

మందమర్రి మార్చి 7: వార్త మిర్రర్ ప్రతినిధి సింగరేణిలో విధులు నిర్వహించి రిటైర్డ్ అయిన కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటీయు) నాయకులు గురువారం ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్ కు వినతి పత్రం అందచేశారు..ఈ సందర్భంగా సిఐడియూ ఏరియా అధ్యక్ష కార్యదర్శులు సాంబారు వెంకటస్వామి,అల్లి రాజేందర్ లు మాట్లాడారు.సింగరేణి యాజమాన్యం 11వ వేతన ఒప్పందం జరిగి 2సం.లు పైగా గదిచినప్పటికి నేటివరకు కొత్త బేసిక్ ప్రకారం పెన్షన్ చెల్లించడం లేదని మండిపడ్డారు.పెన్షన్ ఏరియర్స్ బకాయిలను వెంటనే చెల్లించాలని, గ్రాట్యూటీని 20 లక్షల కన్నా తక్కువగా వచ్చిన వారికి కొత్త బేసిక్ ప్రకారం లెక్కించి చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఎంఎంసీ తీసుకునే వారికి రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని, రిటైర్డ్ అయిన కార్మికులకు అదే రోజు పెన్షన్ ఆర్డర్ కాపీని మెడికల్ కార్డును ఇవ్వాలని కోరారు.గతంలో మాదిరి బెనిఫిట్స్ అన్ని అదే రోజు చెల్లించాలని, పదోవేతన ఒప్పందంలో కనీస పెన్షన్ వెయ్యి రూపాయలు ఇవ్వాలని ఒప్పందం జరిగినప్పటికీ ఇప్పటివరకు అమలు చేయడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు.2018 ఫిబ్రవరిలోపు రిటైర్డ్ అయిన కార్మికులకు 20 లక్షల గ్రాట్యూటీని చెల్లించాలని, వివిధ పనుల నిమిత్తం దూర ప్రాంతాల నుండి జీఎం ఆఫీసుకు వచ్చే వారికోసం కూర్చునేందుకు మరియు త్రాగునీరు వసతి ఉండే విధంగా ఒక రూమును ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటీయు బ్రాంచ్ ఉపాధ్యక్షులు వడ్లకొండ ఐలయ్య, అలవాల.సంజీవ్, లింగాల.రమేష్ రిటైర్మెంట్ కార్మికులు రవీందర్ రెడ్డి, బాపు,నాగయ్య,రమణ, రాజయ్య, నరసయ్య మల్లేష్ లు పాల్గొన్నారు



## మిర్యాలగూడ కోర్టుకు సముదాయానికి త్వరలో సోలార్ విద్యుత్ సౌకర్యం : ఐదో అదనపు జిల్లా జడ్జి వేణు

మిర్యాలగూడ, మార్చి 7:-( వార్త మిర్రర్) : రాష్ట్ర హై కోర్టు ఆదేశాల మేరకు మిర్యాలగూడ కోర్టు సముదాయంలోని కోర్టు భవనాలకు సోలార్ విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నామని మిర్యాలగూడ ఐదో అదనపు జిల్లా జడ్జి జి.వేణు తెలిపారు. మిర్యాలగూడ కోర్టు సముదాయానికి సోలార్ ప్లేట్లు ఏర్పాటు చేసిన వివరాలను గురువారం ఆయనను అడగగా రాష్ట్ర హై కోర్టు రాష్ట్రంలోని రెండు కోర్టులు పైన ఉన్న కోర్టు సముదాయాలనుసంప్రదాయతర ఇందనం ను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో పర్యావరణ పరిరక్షణ, జల, థర్మల్ విద్యుత్ వినియోగం పెరిగుతున్నందున అంతరాయం లేకుండా సౌర విద్యుత్ అందించాలన్న ఉద్దేశ్యంతో సోలార్ ప్లాంట్లను ఆయా కోర్టు సముదయాల్లో ఏర్పాట్లు చేస్తున్నారని ఆయన తెలిపారు. అందులో భాగంగా మిర్యాలగూడ సముదాయంలో 25 కిలో వాట్స్ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యమున్న సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు సామాగ్రి పంపించారని తెలిపారు. ఇక్కడ ఉత్పత్తి అయ్యే విద్యుత్ గ్రిడ్ లోకి వెళ్తుందని, టీఎస్ పిడిసిఎల్ కు విద్యుత్ బిల్లు చెల్లింపు భారం కోర్టుసముదాయానికి తగ్గుతుందని ఆయన అన్నారు. సముదాయంలోని అదనపు జిల్లా కోర్టు, సబ్ కోర్టు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, ఒకటో అదనపు జూనియర్ సివిల్ జడ్జి, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులకు సరిపోను విద్యుత్ ఉత్పత్తి అయ్యే అవకాశాలున్నాయని, మిగులు ఉంటే విద్యుత్ కు ట్రాన్స్ కో లెక్కలు ఇస్తారని ఆయన అన్నారు. వైరింగ్ పనులున్నాయని త్వరలో సోలార్ విద్యుత్ సరఫరా జరుగుతుందని ఆయన తెలిపారు.



## కుటుంబ సర్వే వివరాలను సక్రమంగా ఆన్ లైన్ చేయాలి: సీడీపీఓ మమత

మిర్యాలగూడ, మార్చి 7:-( వార్త మిర్రర్) : కుటుంబ సర్వే వివరాలను సక్రమంగా ఆన్ లైన్ చేయాలని మిర్యాలగూడ ఐసీఐడీఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఆర్. మమత కోరారు. మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడీ టీచర్లు అందరికీ ప్రాజెక్ట్ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మమత మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించిన వార్షిక కుటుంబ సర్వే గురించి, ఇంతకుముందు రికార్డులలో సర్వే నిర్వహించగా, ఇప్పుడు ఆన్లైన్ లో ఎన్హెచ్ టీఎస్ యాప్ నందు డేటా పొందుపరచవలసి ఉన్నదని, ఆ యాప్ గురించి శిక్షణ నిర్వహించారు. గ్రోత్ మానిటరింగ్ గురించి, పిల్లల బరువులు, ఎత్తులు తీయువిధానం గురించి, లోప పోషణ, తీవ్ర లోపపోషణ పిల్లలను గుర్తించుట గురించి అవగాహన కల్పించారు. బరువులు గుర్తించుటకు కొత్తగా డిజిటల్ వెయింగ్ పరికరాలను అందజేశారు. అదేవిధంగా ఇసిసిఇ సంసిద్ద యాప్ లో పిల్లల అభ్యసన పర్యవేక్షణ గురించి కూడా శిక్షణ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా నల్గొండ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ సతీష్ ఎన్హెచ్ టిఎస్ ఫ్యామిలి సర్వే, ఎన్హెచ్ టీఎస్ యాప్, పోషన్ ట్రాకర్ యాప్ లకు సంబంధించిన సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు రేవతి, మాధవి, నజీమా బేగం, పద్మ, రాధిక, లీలకుమారి, పోషన్ అభియాన్ బీసీ కవిత, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038